

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 22 జనవరి 2026 | 14 పేజీలు


# ప్రజా సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**సూర్య ధర్మపురి :**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం లో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతో పాటుగా శుద్ధ నీటి వ్యవస్థల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన వెల్లడించారు. జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లతో కలిసి శంకు స్థాపనలు చేశారు. యంగ్ ఇండి యా ఇంటి గ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి రూ.200 కోట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి రూ. 10 కోట్లు ఎన్టీపీ ప్లాంటు (శుద్ధ త్రాగు నీటి కేంద్రం) (మిగతా 2లో)

### లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ సైట్ సమస్యలపై కలెక్టర్ దృష్టి

- ఎస్టిమేషన్ లు తయారు చేయాలని ఆదేశాలు
- సర్పంచులతో సమావేశం

సూర్య, సెంటినరీ కాలనీ (వివరాలు లోపలి పేజిల్లో)

### సిరిసిల్లలో వైభవంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

- భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర
- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కేటీఆర్

సూర్య, రాజన్న సిరిసిల్ల. (వివరాలు లోపలి పేజిల్లో)

### సీసీ కెమెరాల ఏర్పాటుతో నేర నియంత్రణ

- సీసీ కెమెరాలు ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

సూర్య, జగిత్యాల (వివరాలు లోపలి పేజిల్లో)

## ప్రధాన (మృత్యు) రహదారి



- ప్రమాధాలా అంచున కరీంనగర్ - జగిత్యాల ప్రధాన రహదారి
- రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు....
- రహదారి పక్కనే బావులు.. పొంచివున్నా ప్రమాదాలు
- వరుస ప్రమాదాలతో ఉలిక్కిపడుతున్న జనం

సూర్య, గంగాధర

2లో



## పంచాయతీ రాజ్ చట్టానికి అనుగుణంగా పరిపాలించాలి

- పారిశుధ్య పనులు, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- నూతన సర్పంచులకు శిక్షణ తరగతులు

**సూర్య, వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టానికి అనుగుణంగా పరిపాలించాలని ఇంచార్జి కలెక్టర్ (మిగతా 2లో)



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం




(మొదటి పేజి తరువాయి)

నిర్మాణానికి రూ. 17 కోట్లు, ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ. 2 కోట్లు అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తమ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్యం, సంక్షేమ రంగాల అభివృద్ధికి సంకల్పబద్ధంగా పని చేస్తోందన్నారు. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పిల్లలు చదువులో ముందుకు రావాలి, వారికి నాణ్యమైన వసతులు అందాలి అనే భావనతో ఈ కార్యక్రమాలు చేపట్టామన్నారు. జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించా మని తెలిపారు. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించామని, పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో పెద్దస్థాయికి ఎదుగుతారని మేము నమ్ముతున్నామని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.10 కోట్లు మంజూరు చేశాం. ఈ కళాశాల దశాబ్దాలుగా తాత్కాలిక భవనాల్లో నడుస్తోంది. ఇప్పుడు శాశ్వత భవనం నిర్మాణంతో విద్యార్థులకు ప్రయోగశాలలు, లైబ్రరీ, ఇతర సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా రూ.17 కోట్లతో ఎస్టీపీ ప్లాంట్?ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యానికి నీరు ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. శుద్ధ నీరు అందితే అనారోగ్య సమస్యలు తగ్గుతాయన్నారు. ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించామని తెలిపారు. అనేక మంది విద్యార్థులు వసతి లేకపోవడం వల్ల చదువు ఆపాల్సి వస్తోందని, ఆ సమస్య ఇకుండదన్నారు. వెనుకబడిన వర్గాలు చదువులో, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం చేయాల్సిన పని మేము చేస్తున్నాం. అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మాణం కాదు, ప్రజల జీవితాలలో మార్పు రావాలన్నారు. జగిత్యాల జిల్లాకు అభివృద్ధి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేస్తున్నామని అన్నారు. మరిన్ని పనులు కూడా త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం. ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. పారదర్శకత, నిబద్ధత, సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాకు విద్య, వైద్యం , సంక్షేమ రంగాల్లో మంచి అవకాశాలు రావడానికి కొత్త ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నాం. యువతకు ఉద్యోగాలు, చదువు, నైపుణ్యాల పెంపుకై ప్రత్యేక కార్యక్రమాలు తీసుకొస్తామనీ తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఆశీస్సులకు ధన్యవాదాలు తెలియజేసారు. మీ మద్దతు ఉంటే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తామని. అందరికీ అభివృద్ధి అందించే సమాన అవకాశాల రాష్ట్రాన్ని నిర్మించడమే మా లక్ష్యమని తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక. రైతులు బలంగా ఉంటే రాష్ట్రం బలంగా ఉంటుంది. రైతు కుటుంబాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఎరువులు, విత్తనాలు, మద్దతు ధర, సాగునీటి సదుపాయాల కల్పన, మార్కెట్ లింకేజీ అన్న అంశాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చూస్తోందను తెలిపారు. గతంలో రైతులు ఎదుర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పంటల భీమా, పంటల నిల్వ, పంటల మార్కెటింగ్ వంటి అంశాల్లో ఆధునిక విధానాలు అమలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయం మాత్రమే కాదు, గ్రామీణాభివృద్ధి కూడా తిరుగులేని ప్రాధాన్యం కలిగిన రంగం. గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, నీరు, రహదారులు మెరుగైందే రైతు కుటుంబాల భవిష్యత్తు కూడా మెరుగుపడుతుందన్నారు. అందుకే ఈ జిల్లాలో విద్య, త్రాగునీరు, సంక్షేమ రంగాల్లో భారీ మొత్తంలో నిర్మాణాలు చేపట్టాం. ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనానికి రూ.200 కోట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.10 కోట్లు, ఎస్టీపీ త్రాగునీటి ప్లాంట్?కు రూ.17 కోట్లు, అలాగే ఎస్సీ బాలుర వసతిగృహానికి రూ.2 కోట్లు కేటాయించడం ద్వారా గ్రామీణ ప్రాంతంలో మౌలిక వసతులు బలోపేతం అవుతాయన్నరు. విద్యతో పాటు నైపుణ్యాలు పెరిగితే రైతు కుటుంబాల పిల్లలు కొత్త రంగాల్లో ముందుకు సాగుతారు. వ్యవసాయ రంగానికే పరిమితం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు అవుతారు. మా ప్రభుత్వం యువతకు నైపుణ్యాల పెంపును కూడా ముఖ్య ఆవశ్యకతగా చూస్తోంది. రాష్ట్రంలో సాగునీరు అందించే ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నాం. మైక్రో ఇర్రిగేషన్, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి ఆధునిక నీటిపారుదల పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నాం. వ్యవసాయం లాభదాయకంగా మారే దిశగా మార్కెట్ వ్యవస్థలో కూడా సంస్కరణలు ప్రవేశపెడుతున్నాం. రైతుల పట్ల ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరిస్తోంది. రైతు ఆత్మగౌరవం పరిరక్షించడం మా ప్రభుత్వ లక్ష్యం. రైతు కుటుంబాల్లో ఎవ్వరూ వెనుకబడిపోకుండా రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామని,

ఈ జిల్లాలో చేపట్టిన విద్యా, నీటి, సంక్షేమ నిర్మాణాలతో గ్రామీణ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రతి కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం. గ్రామీణాభివృద్ధి అంటే రాష్ట్ర అభివృద్ధే. ఆ దిశగా మేము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ**

సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది. కేవలం పథకాలు ప్రకటించడం కాదు, ఆ పథకాలు లక్ష్యానికి చేరేలా కార్యాచరణ రూపొందించడం మా ప్రాధాన్యం, ప్రత్యేకంగా విద్యారంగంలో పేద, వెనుకబడిన, అగ్రహార ప్రాంతాల విద్యార్థులకు మంచి వాతావరణం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. విద్య ఉండాలి అంటే వసతి, ఆహారం, భద్రత, పఠన వాతావరణం అన్నీ ఉండాలి.



అందుకే ఈ జిల్లాలో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించామని తెలిపారు. వసతిగృహాలు నిర్మించడం ద్వారా అనేక మంది విద్యార్థులు నగరాలకు వలస వెళ్లే సమస్య తగ్గుతుంది. వారి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుంది. చదువు మీద దృష్టి పెట్టే అవకాశం పెరుగుతుంది. గ్రామాలు, మండలాలు, జిల్లాల పరిధిలో ఉన్న పాఠశాలలు మరియు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వసతి లభించడం అనేది సామాజిక న్యాయం దిశగా ఒక ముందడుగు. విద్య అవకాశాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వసతి లేకపోవడం వల్ల వెనుకబడిన వర్గాలు ఎదుర్కొన్న సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకుందనీ తెలిపారు. ఇది ఒక్క వసతిగృహం మాత్రమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా వసతిగృహాల నిర్మాణాన్ని దశలవారీగా చేపడుతున్నాం. విద్యార్థుల సంక్షేమం అంటే సామాజిక శక్తి పెరగడం. అదే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ జిల్లాలో చేపడుతున్న విద్య, నీరు, సంక్షేమ నిర్మాణాలు కలిసి గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. ఇంటిగ్రేటెడ్ పాఠశాల, డిగ్రీ కళాశాల, ఎస్టీపీ త్రాగునీటి కేంద్రం, వసతిగృహం, ఈ నాలుగు నిర్మాణాలు సమాజంలోని పలు వర్గాలకు లాభాన్ని అందించే విధంగా ఉన్నాయన్నారు. వెనుకబడిన వర్గాలు ఉద్యోగ రంగంలో, విద్య రంగంలో, వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక రంగంలో ముందుకు రావడానికి ప్రభుత్వం వివిధ పథకాలు రూపొందిస్తోంది. అంకిత భావంతో పనిచేసే విద్యార్థులు అవకాశాన్ని పొందడానికి ప్రభుత్వం అడ్డుగా ఉండదన్నారు. సంక్షేమం అంటే కేవలం సబ్సిడీలు కాదు. అవకాశాలు అందించడం. ఆ అవకాశాలు సమానంగా అందేలా చేయడం. అదే మా ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మా బాధ్యత. రాష్ట్ర అభివృద్ధి అంటే కేవలం పట్టణాల అభివృద్ధి కాదు, గ్రామాలకు అభివృద్ధి రావడం. వెనుకబడిన వర్గం ముందుకు రావడం. విద్యార్థుల భవిష్యత్తు వెలిగిపోవడం. జగిత్యాల జిల్లాలో ప్రారంభించిన ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా సంబంధిత శాఖలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాన (మృత్యువు) రహదారి

**సూర్య గంగాధర**

అసలే ఇరుకు రహదారి.. ఆపై వాహనాల రద్దీ... .. అధిక వాహనాలు... ఇరుకైనా రోడ్డు.... వరుస ప్రమాదాలు ఇది కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారి పరిస్థితి. వరుస ప్రమాదాలతో ప్రజలు ఉలిక్కి పడుతున్నారు. ఇరుకైన రోడ్డుతో వాహనా ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. నాలుగు వరుసల రోడ్డుకు ప్రభుత్వం నిధులు కేటాయించిన ఆచరణ జాప్యంతో మృత్యు రహదారి గా మారుతుంది. అధిక వాహనాల రద్దీతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలను తప్పించడంలో అదుపు తప్పి ప్రమాదాలకు కారణం అవుతుంది. దీనికి తోడు ఓవర్ లోడ్ తో గ్రానైట్ వాహనాలు ప్రమాదాలకు మరింత కారణంగా మారానున్నాయి. ప్రధాన మూల మలుపు వద్ద సూచిక బోర్డులు గుర్తించక పోవడం వల్ల ఓవర్ టెక్ వాహనాలతో మరింత భయానక పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**- ప్రధాన రహదారి ప్రక్కనే బావులు...**

కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారి ప్రక్కన నే వ్యవసాయ బావులు ప్రమాదకరం గా ఉన్నాయి. ఎలాంటి సేఫ్టీ ఫోన్స్ లేకపోల్సు లేకపోవడం. మరికొన్నిచోట్లా నామమాత్రపు పోల్సు వేయడం ప్రమాదాన్ని మరింత ఆహ్వానించునట్లు కనిపిస్తుంది. అధికారులు పట్టించుకోకపోవడం పై ప్రయాణికులు మండిపడుతున్నారు.

**- రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలే**

ప్రధాన రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు ప్రమాదకర భారీ వృక్షాలు ఉండడం ప్రయాణికులకు ప్రాణశంకాటంగా మారుతున్నాయి. వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు కాస్త సైడ్‌కు వెళ్తామంటే వెళ్లలేని పరిస్థితి ఉండడం. ద్విచక్రహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించడం జరుగుతుంది. రాత్రుళ్ళు ప్రయాణం మరింత ఇబ్బందుల్లో నెట్టేస్తుందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు.

**- ప్రమాదాల విశ్లేషణ**

సరియైన సూచిక బోర్డులు లేకపోగా కురిక్యాల గ్రామ శివారులోని మూల మలుపుల వద్ద తరుచు ప్రమాదాలకు తావిస్తుందని ప్రయాణికుల ఆవేదన. ఇటీవల ఓ ప్రవైట్ పాఠశాల కరస్పాండెంట్ బైక్,కారు యాక్సిడెంట్లో ఓ భారీ వృక్షానికి డికొని మృతి చెందిన సంఘటన. సంవత్సర కాలం నుండి పదుల సంఖ్యలో భారీ వాహన ప్రమాదాలు గురి అవుతూనే ఉన్నాయని ప్రయాణికులు దిగ్భ్రాశీది వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు ప్రక్కన పిచ్చి మొక్కలు తొలగించి, ప్రమాదకరంగా మారిన ఎండిపోయిన భారీ వృక్షాలను తొలగించే ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలను కొంతైనా నివారించ వచ్చని ప్రయాణికులు కోరుతున్నారు.

# పంచాయతీ రాజ్ చట్టానికి అనుగుణంగా పరిపాలించాలి

(మొదటి పేజి తరువాయి)

గరిమ అగ్రవాల్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవల ప్మెంట్ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల సర్పంచులకు వేములవాడ పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ బీఈడీ కళాశాలలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుం డగా, బుధవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అభినందనలు తెలియజేశారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 1/3 కోరం ఉండేలా చూసుకోవాలని, ప్రతి ఏడాది ఆరు గ్రామసభలు నిర్వహించాలని, గత సమావేశం అంశాలు, తీర్మానాలు చర్చించాలని, ప్రస్తుత సమావేశంలో ప్లానింగ్, అమలుపై చర్చించాలని సూచించారు. మహిళల కోసం, వృద్ధులు, అనాథలు, ప్రకృతి విపత్తులు, అత్యవసర ఆరోగ్య సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. నిధుల దుర్వినియోగం కాకుండా చూడాలని, ప్రతి అభివృద్ధి పనినీ గ్రామ పంచాయతీ తీర్మానం మేరకే చేయాలని స్పష్టం చేశారు. అన్ని రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు నిత్యం చేయించాలని, ఇండ్లు, వివిధ ప్రాంతాల్లో నీరు నిలువ ఉండకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలోని డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్లు వినియోగంలోకి తీసుకురావాలని, తడి, పొడి చెత్తను వాహనాల్లో సేకరించి, వేరు చేసి డంపింగ్ యార్డుకు తరలించాలని తడి చెత్తను సేంద్రియ ఎరువుగా తయారు చేయాలని సూచించారు. గ్రామ బడ్జెట్ లో 10 శాతం మొక్కల పెంపకం, సంరక్షణకు తప్పనిసరిగా వాడాలని స్పష్టం చేశారు. వీధి దీపాల నిర్వహణను చూసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదాయ వనరుల కేటాయింపుతో పాటుగా స్థానిక ఆదాయ వనరులు చూసుకోవాలని సూచించారు. ఇంటి, ఇతర పన్నులు వసూలు చేయాలని, వివిధ దుకాణాలు కొనసాగించేవారికి లైసెన్సులు జారీ చేయాలని, ప్రతి నూతన గృహ నిర్మాణాలకు పర్మిషన్ ఇవ్వాలని తెలిపారు. వీటి ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుందని వెల్లడించారు. భవనాలు నిర్మించాలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి నూతన బిల్డింగ్ ఉండాలని, పెద్ద పెద్ద గ్రామ పంచాయతీలలో మహిళా సంఘాలకు భవనాలు నిర్మించుకునేందుకు రూ. 10 లక్షల నిధులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నుంచి మంజూరు అవుతాయని, మిగతా రూ. 10 లక్షలు గ్రామ పంచాయతీ లేదా మహిళా సంఘాల ఖాతాల నిధులు వినియోగించేలా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. హెల్త్ సబ్ సెంటర్లు, అంగన్వాడి భవనాలు తుది దశల్లో ఉంటే దృష్టిసారించి పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు వివిధ మండలాల ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టంపేటలో నిరుపయోగంగా చేతి పంపు

## - ఏండ్లు గడిచిన పట్టించుకోని అధికారులు నాయకులు - మొఖం చాటేసిన నూతన సర్పంచ్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో పోచమ్మ దేవాలయం ఆవరణలో గల గ్రామానికి సంబంధించిన బోర్ వెల్ చేతి పంపు గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్నదని గతంలో గ్రామానికి దాహం తీర్చిన ఈ చేతి పంపు నీళ్లనే మంచినీళ్లుగా వాడుకునే వాళ్ళని మిషన్ భగీరథ నీళ్లు అందనప్పుడు ఇట్టి నీళ్లను వాడుకుందాం అంటే నిరుపయోగంగా చేతి పంపు మారడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో శుభకార్యములు జరిగినచో



ఇట్టి నీళ్లనే వాటికి ఉపయోగించే వాళ్ళమని పోచమ్మ దేవాలయానికి వచ్చే వాళ్లకు కూడా అమ్మవారి కడప కడుగుట కూడా నీళ్లు లేక ఇంటి వద్ద నుంచి తీసుకురావలసిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు గ్రామ నాయకులకు గాని అధికారులకు గాని చేతి పంపు మరమ్మతు గురించి విన్నవించిన ఎవరు పట్టించుకోలేరని నూతనంగా ఎన్నికైన సర్పంచుకు చేతి పంపు మరమ్మతు గురించి ప్రజలు సూచించిన పట్టించుకోక ముఖం సాటేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సర్పంచ్ చేతి పంపును మరమతు చేయించి ప్రజలకు ఉపయోగపడేలా చేస్తే బాగుంటుందని గ్రామ ప్రజలు అంటున్నారు.

# మురికి కాలువ నిర్మాణానికి భూమిపూజ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలో అంగన్వాడీ భవనం దగ్గర మురికి కాలువ నిర్మాణానికి బుధవారం సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి విద్యనుందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ఇప్పటికే 18 అంగన్వాడి భవనాలను మంజూరు చేయడం జరిగిందని, రాజన్నపేట గ్రామంలో ఉపాధి హామీ కింద పన్నెండు లక్షల రూపాయల చొప్పున రెండు అంగన్వాడీ భవనాలను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఎస్సీ కాలనీలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో మురికి కాలువ నిర్మాణానికి ఎస్ డి ఎఫ్ ఫండ్ కింద ఇవ్వడం జరిగిందన్నారు.



త్వరితగతిన ఈ పనులను పూర్తి చేయాలని సర్పంచ్ కల్లూరి బాపిరెడ్డిని కోరారు. ఈ అంగన్వాడి భవనాలలో 15 పూర్తి కావడానికి వస్తున్నాయని తెలిపారు. పేద విద్యార్థులు విదేశాలలో చదువుకున్న వారికి కూడా ప్రభుత్వం ద్వారా 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో గురుకులాల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని ఏ ఒక్క పాఠశాల అద్దె గదులలో ఉండరాదు అని ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమన్నారు మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఆర్టీసీ బస్సులను కూడా మహిళలకే రుణాలపై వారిని వారి కాళ్ళపైన నిలబడే విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు మహిళా సాధికారిక పట్ల ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మహిళా ప్రజా ప్రతినిధులు కూడా సమాజంలో ముందుండి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేఏరా బేగం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య రాజన్నపేట ఉప సర్పంచ్ యాదగిరి మాజీ సర్పంచ్ ముక్క శంకర్, నాయకులు షేక్ గౌస్, గుర్రాల రాజిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణంకు భూమి పూజ

**- రూ. 10 లక్షల ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- కాంగ్రెస్ నాయకులు పీర్ మహమ్మద్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని 11వ వార్డు విద్యానగర్‌లో బుధవారం సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణంకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీర్ మొహమ్మద్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీర్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో వార్డులో రూ.10 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వేములవాడ పట్టణ, ఆలయ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో సాధ్యమైతుందన్నారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో 11వ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని, వార్డు అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమని, వేములవాడ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.



## శ్రీ దత్తసాయి ఆలయంలోని మార్కెండయునికి ప్రత్యేక పూజలు

**సూర్య బోయినపల్లి**

మార్కెండేయ జయంతి పురస్కరించుకొని బోయినపల్లి మండలం తడగొండ శ్రీ దత్తసాయి ఆలయంలోని మార్కెండయునికి ప్రతేక పూజలు నిర్వహించిన పద్మశాలి సంఘ సభ్యులు..ఇట్టి కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వేముల అశోక్ కార్యదర్శి వెంకటేశం దూస రాజేశం మ్యాన జలందర్ వేముల సదానందం, మండల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు వేముల సత్యనారాయణ పాల్గొన్నారు.



## మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రంలో ఎం.ఆర్.సి.భవనం ఆవరణలో తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్,పెద్ద లింగాపూర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బోయిన తిరుపతి,సోషల్ ఫోరం మండల అధ్యక్షులు పి.అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండా రమేష్ సీనియర్ సోషల్ ఉపాధ్యాయులు వీరారెడ్డి,పద్మ, రాజి రెడ్డి,కొమురయ్య, కుదుస్,వివిధ పాఠశాలల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ పోటీల్లో మొదటి కేటగిరి జెడ్పి,ప్రభుత్వం ఉన్నత పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతి: వి.స్వాతి (జడ్.పి.హెచ్.ఎస్ పెద్ద లింగాపూర్), ద్వితీయ బహుమతి: బి.వర్షిని (జడ్.పి.హెచ్.ఎస్ రేపాక),తృతీయ బహుమతి ఆర్.శ్రీవాణి (జెడ్. పి హెచ్ ఎస్ గాలిపెల్లి) కైవసం చేసుకోవడం జరిగింది. రెండో కేటగిరి మోడల్ స్కూల్స్ అండ్ రెసిడెన్షియల్ విభాగంలో మొదటి బహుమతి: ఎన్ మహిత, ద్వితీయ బహుమతి:ఎం.హర్షిని తృతీయ బహుమతి జి అఖిల(టి జి ఎం ఎస్ రహీం ఖాన్ పెట్ )విద్యార్థులు గెలవడం జరిగినది. విద్యార్థిని,విద్యార్థులకు ఎంఈఓ చెప్యాల శ్రీనివాస్ గౌడ్,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బోయిని తిరుపతి,సోషల్ సోషల్ టీచర్స్ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## హెల్మెట్ ఉంటేనే... పెట్రోల్

**- హెల్మెట్ బరువు కాదు... మీ మీద మీ కుటుంబం పెట్టుకున్న బాధ్యత...**

**సూర్యముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని హెచ్.పీ పెట్రోల్ బంక్‌లో బుధవారం రోజున మండల ఎస్.ఐ. సి హెచ్ గణేష్ ఆధ్వర్యంలో నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా నో హెల్మెట్, నో పెట్రోల్ అనే నినాదంతో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్‌లో పని చేసే సిబ్బందికి హెల్మెట్ ఉంటేనే పెట్రోల్ పోయాలని తెలిపారు.




## రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం

**- ఎస్.ఐ. మోతిరాం**

**సూర్య రుద్రంగి**



రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యమని ఎస్.ఐ. మోతిరాం అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా రుద్రంగి పోలీస్ ఆధ్వర్యంలో యువకులకు రోడ్డు ప్రమాదాల నివారణపై ఎస్.ఐ.మోతిరాం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ. మోతిరాం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రజల్లో, యువకుల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలన్నారు. మద్యం తాగి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్ జపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. గత సంవత్సరంలో రుద్రంగి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కంటె రాములు కొడుకు కంటె రెడ్డి తన తండ్రి అకాల మృతితో కుటుంబానికి ఏ విధంగా నష్టం జరిగిందో యువకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కబడ్డీ కోర్టు కోసం మట్టి పోయించిన ఉపసర్పంచ్ రాజు శర్మ

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రంమైన ఇల్లంతకుంట గ్రామ మూడవ వార్డులో కబడ్డీ కోర్టు ఏర్పాటు కోసం గంగాధర క్షేత్ర వ్యవస్థాపకులు దామోదర శర్మ జ్ఞాపకార్థం, ఉప సర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ మట్టి కుప్పలను పోయించారు. మూడవ వార్డులోని యువకులు కబడ్డీ కోర్టును ఏర్పాటు చేయాలని రాజు శర్మకు విన్నవించగా,స్పందించి ఆయన తన సొంత ఖర్చులతో ట్రాక్టర్లతో మట్టి కుప్పలను పోయించి, చదను చేయించునున్నట్లు తెలిపారు.ఉప సర్పంచ్ ను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు సభ్యులు మామిడి సుశీల, మామిడి రాజు, అంగన్వాడి టీచర్ బైరి అరుణ, నార్ల దినేష్, మామిడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

**- హెల్త్ సెంటర్‌ను సందర్శించిన సర్పంచ్ బాలాజీ**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని హెల్త్ సెంటర్‌ను గ్రామ సర్పంచ్ మిర్యాలకార్ బాలాజీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్‌లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు,సౌకర్యాలు, టీకాల కార్యక్రమం అమలు తీరును సర్పంచ్ బాలాజీ పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలు గ్రామస్థులకు పూర్తిస్థాయిలో చేరాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ అవసరమని ఆయన పేర్కొన్నారు. చిన్నారులకు టీకాలు వేయించడంలో భాగంగా వైద్య సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, డాక్టర్ వేణుమాధవ్, హెల్త్ అసిస్టెంట్ సవాయిలాల్, ఏఎనం బుజ్జి, అంగన్వాడీ టీచర్లు లావణ్య, అరుణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,ఆశా కార్యకర్తలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేర నియంత్రణ

## - సీసీ కెమెరాలు ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

గ్రామాల కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆయా ప్రాంతాలలో నేరాలను నియంత్రించవచ్చుని, నేరస్తులను గుర్తించవచ్చుని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామంలో దాతల సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. అనంతరం దాతలను శాలువాతో సత్కరించి అభినందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సాంకేతికత ను గ్రామాల్లో ఉపయోగించి దాతల సహకారంతో 2లక్షల రూపాయల విలువగల సి సి కెమెరాలు ఏర్పాటు అభినందనీయం అన్నారు. నేరాల నియంత్రణ,



గ్రామంలో కొత్త వ్యక్తుల రాకపోకలు చిత్రించి, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడానికి ఉపయోగపడుతుందన్నారు. గ్రామంలో నూతన గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనానికి భూమిపూజ చేయటం జరిగింది.గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి తన బాధ్యతగా కృషి చేస్తానన్నారు.ప్రతి గ్రామానికి మహిళ సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ఇందిరమ్మ భవనాలు మంజూరు చేయటం జరిగింది.సరైన స్థలం గుర్తించి,దాతల సహకారంతో సేకరించి నిర్మాణం చేపట్టాలని అందరికీ ఉపయోగంగా ఉంటుంది అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,సర్పంచ్ ఉప సర్పంచ్ లు రెడ్డి రత్న,గుంటీ రవి,పోరండ్ల సర్పంచ్, ఉప సర్పంచ్ నక్క హరీష్,మల్లేశం గౌడ్,మాజీ ఉప సర్పంచ్ గంగారెడ్డి,నాయకులు పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి,కడ మహేష్, సత్యనారాయణ, కొండ శ్రీనివాస్,నారాయణ,తోట గంగరాజం, శశి కుమార్, భూమారెడ్డి,రవి, గంగాధర్, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన బీసీ నేతలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ధర్మపురి పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు ధర్మపురికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ కలసి బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే మునిసిపల్ ఎన్నికలకు వెళ్లాలని, బీసీలకు ఇస్తున్న హామీలు కూడా చట్టబద్ధలతో కల్పించాలి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లు కల్పించాలి. రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని, హైకోర్టులో బిసి రిజర్వేషన్ కేసు నడుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం హడావిడిగా మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవుతుండటం వలన బీసీలు నష్టపో



తారని, సర్పంచ్ ఎన్నికల కోసం ముందు కేంద్ర నుంచి రావాల్సిన నిధులు కోసం హడావిడిగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని లేనిచో రాష్ట్రమంతా ఉద్యమాలు చేస్తామని రాష్ట్రంలో జరగనున్న 121 స్థానాల్లో మున్సిపల్ చైర్మన్లకు గాను బీసీల కేటాయించినది కేవలం 38 మంది మాకు రావాల్సింది 60 స్థానాలు,,2704 కౌన్సిలర్లు, కార్పొరేట్ స్థానాలు కేటాయించింది 763 మాత్రమే మాకు రావలసింది 1158 కౌన్సిలర్లు పది కార్పొరేట్ స్థానాల్లో మాకు కేటాయించిన మూడు కార్పొరేషన్‌లు మాకు రావాల్సింది ఐదు కార్పొరేషన్లు రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, బీసీ నాయకులు యాగండ్ల రమేష్ గౌడ్, బోగ రమేష్, స్తంభంకాడి శ్యామ్ ప్రశాంత్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

## - నోడల్ ఆఫీసర్ కొమ్మిడి లక్ష్మన్న

**సూర్య, రాయికల్**

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా తనిఖీ బృందం నోడల్ ఆఫీసర్ కొమ్మిడి లక్ష్మన్న సూచించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల,బాలుర,ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను జిల్లా ప్యానల్ తనిఖీ బృందం బుధవారం పరిశీలించింది. తనిఖీలో భాగంగా పాఠశాలలోని మౌలిక వసతులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు రికార్డుల నిర్వహణ మార్కుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం తదితర అంశాలను పరిశీలించారు. తరగతి గదిలో బోధన విధానాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కొమ్మిడి లక్ష్మన్న మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలని సూచించారు.



పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ స్లిప్ టెస్ట ద్వారా వారి సామర్థ్యాన్ని అంచనా వేసి ఫలితాల ఆధారంగా గ్రూపులు విభజించాలని పేర్కొన్నారు.'సి' గ్రేడ్ విద్యార్థుల సామర్థ్యాల పెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.మెనూ ప్రకారం భోజనం అందించాలని,విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. పరీక్షలలో మంచి చేతిరాత నైపుణ్యాలు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు.ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి ఆసక్తి కలిగేలా బోధన ఉండాలని, ప్రణాళిక ప్రకారం బోధన చేయాలని, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్లిప్ టెస్ట్ ప్రతి రోజూ నిర్వహించాలని,విద్యార్థులకు 10/10 జి పి ఏ సాధించేలా ప్రణాళిక ప్రకారం బోధించాలని తెలిపారు. పాఠశాలలో తప్పక ల్యాబ్ నిర్వహించాలని సూచించారువిద్యార్థుల పఠనాసక్తిని పెంపొందించడానికి గ్రంథాలయ నిర్వహణ కమిటీని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృంద సభ్యులు శ్రీనివాసరావు, దాసరి రామస్వామి, ధర్మేందర్, శ్రీనివాస్ ,శ్రీధర్, రవీందర్, సంయుద్దీన్,లక్ష్మీరాం నాయక్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు,కాపు శ్రీనివాస్, యం,శ్రీనివాస్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్,రవీందర్, మల్లేశం, గంగ జమున,సత్యనారాయణ నాగరాజు,పద్మజ, తిరుమల,గంగాధర్,వనిత,అలీ,రాజా,శివానందం, శ్రీకాంత్,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు అంత కలసి మార్కండేయ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసారు. ఈ కార్యక్రమం పద్మశాలి



మండల అధ్యక్షులు ఆడెపు రవి తుంగూర్,అధ్యక్షులు మిట్టపల్లి శ్రీను,ఉప అధ్యక్షులు ఆడెపు వెంకటేష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు మల్లేశం,అర్చకులు మార్కండేయ,మిట్టపల్లి నారాయణ కోళ్లపారం మల్లేశం,ఆడెపు లక్ష్మణ్, దావనపెల్లి జెలందర్,మిట్టపల్లి జెగన్ వున్నారు.

## బాధితులకు భరోసా సీఎం సహాయ నిధి

**- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా ఇస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇస్లాంపురా పట్టణానికి చెందిన కౌట్ల శేఖర్ అనే లబ్ధిదారుకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 39వేల రూపాయల విలువగల చెక్కును లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. వెంట నాయకులు సయ్యద్ గౌస్ తదితరులు ఉన్నారు.

## వృద్ధులను వేదిస్తే చట్టపరమైన చర్యలు

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్**

**జగిత్యాల ప్రతినిధి**



వయోవృద్ధులను వేదిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సేవల ప్రత్యేక సావనీర్ ను, 2026డైరీని అందజేసి సీనియర్ సిటిజెన్స్ పై జరుగుతున్న వేధింపులను వివరించారు. సిఐ. మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులను వేధింపులకు గురి చేసే వారిపై పోలీస్ శాఖ పరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ తహసీల్దార్ హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, సంయుక్త కార్యదర్శి నాయిని సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

## బతికపల్లిలో మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య పెగడపల్లి**



మండలంలోని బతికపల్లి గ్రామంలో బుధవారం శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.మార్కండేయ జయంతి పురస్కరించుకుని ఆలయ అర్చకులు నాగరాజు మధుసూదన చార్య,మహేంద్ర చార్య, మధుకర్ చార్య లు ఉదయాన్నే మార్కండేయ స్వామికి పంచామృతాభిషేకం, నిత్య శోడాశోపచార పూజ, పుణ్యావాచనం, హవనం, తీర్థ ప్రసాద గోష్టి పూజలు నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో శోభయాత్ర నిర్వహించగా, మగ్గం మీద వస్త్రాన్ని నేస్తూ స్వామి వారి శోభా యాత్ర గ్రామ పుర వీధుల గుండా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కేశవపట్నం మండలం నుండి వచ్చిన డప్పు కళాకారుల బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్,మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం,కార్యవర్గ సభ్యులు అందే వెంకటేశం, గాలిపెల్లి సత్తయ్య,గ్రామ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు ఎలగొండ వెంకట రమణ,కార్యవర్గ సభ్యులు తుమ్మ సత్తన్న,నల్ల మహేష్,కోమాకుల రమేష్ పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ ఆలయం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య,రాయికల్**



మండలంలోని తాట్లవాయి గ్రామ శ్రీ సీతారామ ఆలయం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఇట్టి ఎన్నికల్లో ఆలయ చైర్మన్‌గా కోసరి మహేష్,వైస్ చైర్మన్‌గా లావుడియా నందు,క్యాషియర్‌గా బలుసు రంజిత్,కోశాధికారిగా కుర్ర సుధాకర్,కార్యవర్గ సభ్యుడిగా కొండవేని శేఖర్‌లను ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు నూతన ఆలయ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

గురువారం 22 జనవరి 2026




# లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ సైట్ సమస్యలపై కలెక్టర్ దృష్టి

### -ఎస్టిమేషన్ లు తయారు చేయాలని ఆదేశాలు -సర్పంచులతో సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లద్నాపూర్ పాత ఆర్ అండ్ ఆర్( లక్ష్మీ నగర్ ప్లాట్స్) ప్లాట్లలో సమస్యలపై బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ లు పల్లె ప్రతిమవీవీ రావు(రత్నాపూర్), వనం రాంచందర్ రావు (లద్నాపూర్), పెయ్యల సంధ్య-సురేష్(అక్కేపల్లి) సర్పంచ్ లతో పాటు అన్ని శాఖల అధికారులతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఈ ప్లాట్లలో సమస్యలపై సర్పంచ్ లు విన్నవించారు. రోడ్లు, డ్రైనేజీ లు లేవని, విద్యుత్ సమస్యలు, తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉందని



సర్పంచులు తెలియచేసారు. దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎస్టిమేషన్స్ తయారు చేయాలనీ పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అక్కేపల్లి ఆర్ అండ్ ఆర్ సమస్యలపై విన్నవించగా గురువారం ఫీల్డ్ విజిట్ కి వస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ కాసబోయిన సురేష్, ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్, తహసీల్దార్ పర్వంది సుమన్, ఎంపిడిఓ బద్రి శైలజారాణి, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్, డిఈ దాసరి రాజ్ కుమార్, ఏఈ మద్రి శృతి, ఎంపివో ఇట్టబోయిన మౌనిక, పిఆర్ ఈఈ శంకరయ్య, డిఈ అప్పల నాయుడు, ఏఈ వరలక్ష్మి, విద్యుత్ డిఈ వెగ్గలం ప్రభాకర్, ఏడీఈ వంగల వెంకట నారాయణ, ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ చందుపట్ల మణిదీప్ రెడ్డి, సెక్రటరీలు గంగుల సంతోష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ పేర్క రిబ్బ సంతోష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు లబ్ధిదారుల ఇళ్లకు ఇటీవల ముగ్గులు పోశారు. ఎవరు కూడా నిరాశ పడవద్దని, మొదటి విడత తర్వాత రెండో విడతలో అర్హులైన ప్రతి ఒక్కరి ఇందిరమ్మ ఇళ్లు ఎమ్మెల్యే సహాయం తో అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్ రావు, ఉప సర్పంచ్ సిలారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు అజయ్, మెట్టు రాజేందర్, పేర్క రాజేందర్, లక్ష్మీ, నాయకులు సంపత్ తదితరులు ఉన్నారు.

## కేజీవీల్స్ ట్రాక్టర్ పట్టివేత

### -5 వేలు జరిమాన

**సూర్య - సుల్తానాబాద్**



మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో కేజీవీల్స్ తో రోడ్డుపై వెళ్తున్న రంగం పల్లె గ్రామానికి చెందిన సాగర్ రావు ట్రాక్టర్ ను ఎస్సై చంద్రకుమార్ పట్టుకున్నారు. రోడ్డపై కేజీవీల్స్ తో ట్రాక్టర్ లు నడపడం వల్ల రోడ్లు చెడిపోయి ప్రమాదాలు జరుగుతు న్నాయని, కేజీవీల్స్ తో రోడ్ల పైకి రాకూడదని, నిబంధనలుఅతిక్రమిస్తే జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని ఎస్సై చంద్రకుమార్ హెచ్చరిం చారు. ఇట్టి ట్రాక్టర్ ను తదుపరి చర్యల కోసం తహసిల్దార్, సుల్తానాబాద్ అప్పగించడం తో సాగర్ రావుకు తహశీల్దార్ భషీరుద్దీన్ 5 వేల రూపాయ లు జరిమాన విధించారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకుని మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండ మురళి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రీనగర్ అయ్యప్ప ఆలయంలో పద్మశాలీలు మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్ లు మాట్లాడుతూ మృకండు మహర్షి సంతానం అయిన మార్కండేయుడు బాల్యంలోనే శివారాధనతో యముడిని జయించి, ఆ పరమశివుడి ఆశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గుణుడు అన్నారు. పద్మశాలీల ఆరాధ్యుడైన మార్కండేయుడి స్ఫూర్తితో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే జీవితానికి పరమార్థం ఉంటుందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా పద్మశాలీలు సత్తా చాటి మెజార్టీ స్థానాలను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మెరుగు యాదగిరి, పద్మశాలీ సంఘం నాయకులు మిట్టపల్లి మురళి, తుమ్మ రాములు, సామల హరికృష్ణ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, సామల రాజేంద్రప్రసాద్, మెరుగు వెంకటేష్, రమణ, యెల్ల రాజు, కామని మొండయ్య, వల్ల చందు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు లో ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండల కేంద్రంలోని హనుమాన్ దేవస్థానం ఆవరణలో గల శివభక్త మార్కండేయ ఆలయంలో బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి



భక్తి శ్రద్ధలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మామిడాల రమేష్, గ్రామ శాఖ సభ్యులు, మాజీ అధ్యక్షుడు కోడూరి సత్యనారాయణ, ఐట్ల శ్రీనివాస్, బూర్ల సత్యనారాయణ, వెంగల్ దాసు రాజమౌళి, భాస్కర్, కోడూరి ఆంజనేయులు, బూర్ల జనార్దన్, కట్ల ప్రకాష్, సత్యనారాయణ, ఐట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి సీఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించిన సర్పంచ్ ఆరె సంతోష్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని అప్పన్నపేట గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సీఎం కప్ 2025 రెండో ఎడిషన్ సంబంధించిన ఆటల పోటీల ను సర్పంచ్ ఆరె సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని అన్నారు . రాష్ట్రస్థాయి లెవల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. సీఎం కప్ ఆటలలో వాలీబాల్, కబడ్డీ, కోకో పోటీలలో సెలక్షన్ నిర్వహించారు. ఇక్కడ సెలెక్ట్ అయిన విద్యార్థులు మండల స్థాయికి పంపించడం జరుగుతుందని ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వెల్పుల. సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచం పురుషోత్తం, అశోక్ కనకయ్య రాజేశ్వరరావు, సారయ్య, శ్రీనివాస్, భాస్కర్, సి ఆర్ పి తిరుపతి, సోని, జ్యోతి, వాసంతి, వెంకటస్వామి ట్రైన్ టీచర్స్ లు ఉన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్ద బొంకూర్ గ్రామం లో శివాలయం సన్నిధిలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పద్మశాలి అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ జాతికి పురాణం వ్రాసి మార్కండేయ పురాణంగా కొలుస్తున్నామని కొనియాడారు. వెంగల కనకయ్య మాట్లాడుతూ పద్మశాలి కుల భాందవులు అందరూ ఐక్యతగా ఉండాలని, శివాలయం కి సంబంధించిన భూములు అన్యాక్రాంతం అయి, శాతవాహన రాజులు దేవుని మాన్యాలుగా 16 ఎకరాల భూమిని కేటాయించగా నేడు గుడి మాత్రమే ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో జేఏసీ చైర్మన్ దాసరి ఉష , పద్మశాలి మండలం అధ్యక్షులు చిప్ప భాస్కర్, వెంగల కనకయ్య, మిట్టపల్లి రాజేశం, గంటి నందం,మిట్టపల్లి కనకయ్య,కన్నం రవి,వేముల రామచంద్రం, వేముల రమేష్, నాగుల మల్లేశం,మిట్టపల్లి వెంకటేశం,ఎలిగేటి శేఖర్, బైరి శ్రావణ్, బండి అభిలాష్, గుండు అజయ్, పర్శ ఆనంద్, మిట్టపల్లి గోవర్ధన్,కొండబత్తుల సతీష్,రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



8వ కాలనీ శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం హనుమాన్ నగర్లో శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు అర్చకులు సామీ శివదాస్ చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మా శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాయమల్లు, నాయకులు మంతు బిక్షపతి, దిడ్డి లక్ష్మణమూర్తి, చిందం రాజేందర్, తాటిపాముల శ్రీనివాస్, ఇరువంటి రవి, బండారి శ్రీనివాస్, రాజ వీరు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సన్మానం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని పెద్ద కల్వల నోబెల్ హై స్కూల్ కరస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజా కు గ్లోకల్ యూనివర్సిటీ (న్యూ ఢిల్లీ) డాక్టరేట్ ప్రదానం చేయగా గ్రామానికి చెందిన



కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోహన రాజాకు పూల గుచ్చం అందించి శాలువ కప్పి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. మోహన రాజాకు డాక్టరేట్ రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రియల్ ఎస్టేట్ నాయకులు ఒద్యాల రమేష్, దేవనంది సదయ్య ,ఉప్పు సతీష్ పటేల్, బొబ్బిలి రాజు, భూషణవేణ సమ్మయ్య, గోపాల్ ఎరవేన, సదయ్య, అనిల్, తదితరులు ఉన్నారు.

# పచ్చని పథం కాలుష్యం లేని ప్రయాణం

**- పర్యావరణ హితమే లక్ష్యంగా ర్యాలీ - సైకిళ్లతో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు**

**- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పెద్ది పురుషోత్తం**

**సూర్య, తిమ్మాపూర్**

పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ బైక్, సైకిల్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా 21వ రోజు బుధవారం రవాణా శాఖ కార్యాలయం నుండి తిమ్మాపూర్ స్టేజి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పెద్ది పురుషోత్తం, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాయు కాలుష్యాన్ని తగ్గించడం, ఇంధన పొదుపు అవసరాన్ని ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా సైకిళ్లు, ఎలక్ట్రిక్ బైక్లతో అవగాహన ర్యాలీని నిర్వహించినట్లు చెప్పారు. పర్యావరణానికి హాని కలిగించని వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. హరిత భవిష్యత్తుకు పచ్చని ప్రయాణం, కాలుష్యం లేని ప్రయాణమే మన లక్ష్యం, సైకిల్ తొక్కండి – ఆరోగ్యం పొందండి వంటి నినాదాలు చేశారు. సైకిళ్లు, ఎలక్ట్రిక్ వాహనాలు ఖర్చు తక్కువగా ఉండటంతో పాటు ఆరోగ్యానికి, పర్యావరణానికి మేలు చేస్తాయని అన్నారు. ప్రజలు పర్యావరణ హిత వాహనాల వైపు మొగ్గు చూపి సురక్షితమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు స్రవంతి, హరిత యాదవ్, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## గన్నేరువరం మండల ఉప సర్పంచుల ఫోరం చైర్మన్‌గా వంగల లక్ష్మారెడ్డి

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండల ఉప సర్పంచుల ఫోరం చైర్మన్‌గా వంగల లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉప సర్పంచుల సమావేశంలో గుండ్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ వంగల లక్ష్మారెడ్డిని మండల ఉప సర్పంచుల చైర్మన్‌గా ఎన్నుకున్నారు. మండలంలో 17గ్రామ పంచాయతీలు ఉండగా, మెజార్టీ సంఖ్యలో 10 గ్రామాలకు చెందిన ఉప సర్పంచులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో గుండ్లపల్లి ఉపసర్పంచ్ వి.జ్యోతి, చీమలకుంటపల్లి ఉప సర్పంచ్ జి. ప్రవళిక, పీచుపల్లి ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, గోపాల్ పూర్ ఉపసర్పంచ్ బి. శంకర్, మాదాపూర్ ఉపసర్పంచ్ కే అనిత, యాస్వాడ ఉపసర్పంచ్ జి. భాగ్యలక్ష్మి, చాకలివానిపల్లె ఉప సర్పంచ్ కె.సంతోష్కా సింపేట్ ఉప సర్పంచ్ ఐలయ్య, గుండ్లపల్లి ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, జంగపల్లి ఉప సర్పంచ్ ప్రభాకర్ ఉన్నారు. అనంతరం వీరంతా మర్యాదపూర్వకంగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిశారు. ఈ సందర్భంగా మండల ఉపసర్పంచ్ ల ఫోరం చైర్మన్ వంగల లక్ష్మా రెడ్డితోపాటు ఉప సర్పంచులను ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ సన్మానించారు.



## అమలుకాని హామీలు...
## కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

**- బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాలకార్ బాలాజీ**

**సూర్య కోనరావుపేట**



అమలుకాని హామీలతో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉందని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. కోనరావుపేట మండలం ధర్మారంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను నిరాశకు గురి చేస్తోందని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం కాగితాలకే పరిమితమైందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కొరత, యువతకు ఉపాధి లేకపోవడం, రైతుల సమస్యలు పరిష్కారం కాకపోవడం వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోందని, బీజేపీకి పార్టీ బలమవుతుందని తెలిపారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి, ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పురుషోత్తం రావు, మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొట్టె రామచంద్రం, నాయకులు జింక వెంకటి, మోత్కు మోహన్, చింతల పర్శరాములు, మైలారం వెంకటేష్, బూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాతం వెంకటరమణ కు నిండు సభలో అవమానం

**- కేవలం దళితుడిననే ఒకే ఒక్క కారణంతో చిన్న చూపు**

**- కంటతడి పెట్టుకున్న వెంకటరమణ**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లకు త్వరలో జరగబోయే ఎన్నికల దృష్ట్యా బుధవారం పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగిన భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప సభలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర ప్రతినిధి హోదాలో ఉన్న క్యాతం వెంకటరమణకు ఘోర అవమానం జరిగింది. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం ప్రారంభంలోనే ఫ్లెక్సీలో తన ఫోటో ఎందుకు పెట్టలేదని సంజీవరెడ్డిని ప్రశ్నించిన వెంకటరమణకు సరైన సమాధానం దొరకలేదు. ఆ తదుపరి సభ ప్రారంభం సమయంలో వివిధ మున్సిపాలిటీలకు ఇంచార్జ్ లుగా ఉన్నవారినందరిని సభ పైకి ఆహ్వానించగా, వెంకటరమణ సభా వేదిక పైకి ఆహ్వానించకుండా అవమానించారు. క్యాతం వెంకటరమణ కూడా క్యాతన్ పల్లి మున్సిపాలిటీకి ఇంచార్జ్ గా, రాష్ట్ర ప్రతినిధి హోదాలో ఉన్నప్పటికీ కేవలం అతను దళితుడనే ఒకే ఒక్క కారణంతో అవమానించే విధంగా జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి వ్యవహరిస్తున్నాడంటూ ఆయన ఆరోపిస్తూ కన్నీరు పెట్టుకోవడం కనిపించింది. దళితుల పట్ల బిజెపి పార్టీ చిన్న చూపు తో వ్యవహరిస్తే భవిష్యత్తులో పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని పలువురు దళిత నాయకులు అభిప్రాయపడ్డారు.

## వైభవంగా శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య రుద్రంగి**

మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ మహాఋషి జయంతి వేడుకలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ మార్కండేయ మహాఋషి జయంతి పురస్కరించుకొని దేవాలయాన్ని మామిడి, అరటి ఆకులతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయంలో ఉదయం నుండే అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈయేడు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశామని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికి అంది సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. వేడుకల్లో పాల్గొనే భక్తులకు పిల్లమారపు పద్మ – గంగాధర్ దంపతులు అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేసినట్లు పద్మశాలి సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, పద్మశాలి సంఘం అధ్యక్షులు బాసని ఓం ప్రకాష్ సభ్యులు మంచె రమేష్, పిల్లమారపు ప్రవీణ్, రాజేశం, లక్ష్మీరాజం, పడాల శ్రీనివాస్, సాయి మోహన్ తో పాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## "వ్యాసరచన" పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన "సరస్వతి" విద్యార్థి

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి ప్రజ్ఞావికాస్ కరీంనగర్‌లో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్ సమీపంలోని ముచ్చింతల్ స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నిట్టు సంజన శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానాథచార్యులు చేతుల మీదుగా బహుమతిని అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞా వికాస్ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో పలువురి చేరిక

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుధవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆకర్షితులమై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ లోకి వస్తున్నారని అన్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో కోయల్కార్ భారతి, బాలాజీ, ఏబివిపి నాయకుడు నాగా సుమన్, దుర్గాజి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న సామూహిక అక్షరభ్యాసాలు

**సూర్య చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తున్నట్లు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు తెలిపారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని 9 గంటల నుండి సామూహిక అక్షరాభ్యాసాలు కొనసాగుతాయని పేర్కొన్నారు అమ్మవారి సన్నిధానంలోనే ఈ అక్షరాభ్యాసాలను నిర్వహిస్తామని ఆలయ అర్చకులు పేర్కొన్నారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అర్చకులు కోరారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు రాగంపేట విద్యార్థిని ఎంపిక

**సూర్య చొప్పదండి**



మండలం పరిధిలోని రాగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఉడుత రిత్విక తెలంగాణ రాష్ట్రస్థాయి రగ్బీపోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి రగ్బీ ఛాంపియన్ షిప్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లో ఈనెల 22 నుండి 24 వరకు జరుగుతాయని, 14 సంవత్సరముల లోపు బాలికల విభాగంలో విద్యార్థిని పాల్గొంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రిత్వికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిదినకర్ గ్రామ సర్పంచ్ మామిడి రాజేశం, మండల విద్యాధికారి మోహన్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అజిత ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం

**సూర్య కొడిమ్యాల**



మండలం పుడూర్ గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ యువకులు సర్పంచ్ కడారి మల్లేశం, ఉపసర్పంచ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవ్వం మధు, ఎగుర్ల నరేష్, మాణిక్యం ప్రసూన్ గౌడ్, గడ్డమీది భరత్, ఎగుర్ల జగదీష్, షాబుద్దీన్, రాజు, హేమంత్, మహేష్ పాల్గొన్నారు.

# సిరిసిల్లలో వైభవంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

**- భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర - పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కేటీఆర్**

**- సిరిసిల్ల పద్మశాలీలతో నాది రక్తసంబంధం: కేటీఆర్ - నేతన్నలకు అండగా ఉంటాం: ప్రభుత్వ విప్ హామీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

నేతన్నల అడ్డా సిరిసిల్ల పట్టణంలో మార్కండేయ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పద్మశాలి కుల బాంధవుల ఆరాధ్య దైవమైన శ్రీ మహర్షి మార్కండేయ జయంతిని పురస్కరించుకుని పట్టణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన భారీ శోభాయాత్రలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిఆర?స్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**-పద్మశాలీలకు రుణపడి ఉంటా: కేటీఆర్**

శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. "సిరిసిల్ల పద్మశాలీలతో నా బంధం కేవలం రాజకీయమైనది కాదు.. అది ఒక రక్తసంబంధం లాంటిది" అని పేర్కొన్నారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన సిరిసిల్ల గడ్డను, ఇక్కడి పద్మశాలీలను ఎప్పటికీ మరువనని, వారికి ఎప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. పద్మశాలి సమాజ అభివృద్ధికి, వారి సంక్షేమానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

**-నేతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుంది : ఆది శ్రీనివాస్**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సిరిసిల్ల ప్రజలపై మార్కండేయ స్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. నేత కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి లభించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**-ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

మార్కండేయ దేవాలయం నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర గాంధీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్, నేతన్న విగ్రహం మీదుగా సాగి తిరిగి ఆలయానికి చేరుకుంది. ఈ యాత్రలో మార్కండేయ చరిత్రపై ప్రదర్శించిన నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడపు రవీందర్ శివుడి వేషధారణలో మెప్పించగా, చిన్నారుల నృత్యాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్, పుర ప్రముఖులు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణితో పాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి నాయకులు, మహిళలు పాల్గొన్నారు. అంతకుముందు మార్కండేయ దేవాలయంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.

---

## ఎన్‌సిసి క్యాడెట్‌లకు ప్రశంసా పత్రాలు అందజేసిన

# కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు, ఎన్నికల సమయంలో ట్రాఫిక్ విధుల్లో అత్యంత సమర్థవంతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన ఎన్?సిసి (చీజజ) క్యాడెట్?ల సేవలను గుర్తించి, వారిని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం అభినందించారు. బుధవారం కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో క్యాడెట్?లకు ప్రశంసా పత్రాలను అందజేశారు.?ఈ సందర్భంగా సీపీ






మాట్లాడుతూ.. ఎన్నికల వంటి కీలక సమయాల్లో పోలీసు శాఖకు అండగా నిలిచి, శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్?సిసి క్యాడెట్లు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారిలోని సేవా దృక్పథం, సమయపాలన అభినందనీయమని పేర్కొన్నారు. క్యాడెట్?లను సమన్వయం చేస్తూ పోలీసు శాఖకు పూర్తి సహకారాన్ని అందించిన ఎన్?సిసి అధికారులను సీపీ శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలు, నగరంలో ట్రాఫిక్ నియంత్రణ ,శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా భవిష్యత్తులో కూడా ఎన్?సిసి క్యాడెట్ల సేవలను వినియోగించుకుంటామని సీపీ వెల్లడించారు. సమాజ సేవలో యువత భాగ స్వామ్యం కావడం వల్ల వారికి బాధ్యతా యుత మైన పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.?ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీంరావు, కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ కృష్ణ, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్, మేజర్ రవీంద్ర బాబు ఇతర పోలీస్ అధికారులు , ఎన్?సిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

---

## లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పలువురు మంత్రులు

**సూర్య ధర్మపురి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారినీ తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి శాసనసభ్యులు విజయ రమణా రావు, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో మేళ తాళాలతో వారికి స్వాగతం పలికిన పిదప దేవస్థాన వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదం, స్వామి వారి చిత్రపటాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్, జగిత్యాల జిల్లా రెవెన్యూ డివిజనల్



అధికారి మధుసూదన్, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

---



## క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్

**సూర్య చొప్పదండి**

సూర్య తెలుగు దినపత్రిక ముద్రించిన 2026 క్యాలెండర్ను మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ ఆవిష్కరించారు ఈ మేరకు బుధవారం తహసిల్దార్ ఛాంబర్ లో డిప్యూటీ తాసిల్దార్ మన్వీర్ సింగ్ తో కలిసి ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక సామాజిక సమస్యలను వెలికితీయడంలో ముందు ఉంటుందని అని అన్నారు అలాగే మానవ దైనందిన జీవితంలో క్యాలెండర్ క్రియాశీలక పాత్ర ను పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సూర్య దినపత్రిక రిపోర్టర్ కందుల స్కైలాబ్ గౌడ్,, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

## రాజన్న కోడెలను సంరక్షించాలి

**- పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి కోడెలను తీసుకువెళ్ళే రైతులు వాటిని సంరక్షించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో అర్హులైన రైతులకు బుధవారం 103 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. వ్యవసాయ భూమి ఉందా? ఇప్పటికే పశువులు ఉన్నాయా అని పలువురు రైతులను ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోడెల కోసం ప్రకటన జారీ చేశామని, ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించామని తెలిపారు. గత, ప్రస్తుత ఆన్లైన్ దరఖాస్తులు మొత్తం 238 ఉన్నాయని వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, ఆలయ అధికారులు దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు మరోసారి తనిఖీ చేసిన తరువాతే కోడెలను పంపిణీ చేశామని తెలిపారు. రైతులకు తిప్పాపూర్ గోశాలలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి కోడెలను రాజన్న ప్రసాదంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వాటికి గడ్డి, దాణా అందజేస్తూ సంరక్షించాలని సూచించారు. పంపిణీ చేసిన కోడెలను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన గణతంత్ర దినోత్సవ క్రీడా పోటీలు

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామపంచాయతీ పరిధిలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలండి కాలనీలో బాలబాలి కలకు క్రీడా పోటీలను ప్రారంభించి విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి అందరినీ ఉత్సాహపరిచ్చిన స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్ ఇట్టి కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయురాలు షమీం నాజ్ స్థానిక పిడి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సింగరేణి బొగ్గు పరిశ్రమ మనుగడకే ముప్పు తీసుకువస్తున్న కాంగ్రెస్

## - సింగరేణి ని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల నుంచి రక్షించుకుందాం

## - మోసాన్ని కప్పి పుచ్చుకునేందుకే హరీష్?రావుకు నోటీసులు

## - టీబీజికేఎస్?..బీఆర్?ఎస్? సంయుక్తంగా పోరాటం చేస్తాం - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్?

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి బొగ్గు పరిశ్రమ మనుగడకే కాంగ్రెస్ ప్రభుత్వం ముప్పు తీసుకువస్తుందని, బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్? ప్రభుత్వాన్ని బర్త్?రఫ్? చేసేలా కార్యాచరణ చేపట్టాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్? డిమాండ్? చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు సింగరేణి టెండర్లలో సైట్ విజిట్ నిబంధన పేరుతో కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణానికి పాల్పడి సింగరేణిని కొల్లగొడుతున్న కాంగ్రెస్ నేతల అవినీతిని ఎండగడుతూ ఆర్జీ -3 జిఎం కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆర్జీ-3 జీఎంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు ప్రభుత్వం టెండర్లు రద్దు చేసిందంటే అందులో మోసం ఉందని నిర్ధారణ అయిందని, ఇక విచారణ అవసరం లేదన్నారు. టెండర్ల విషయంలో జరిగిన మోసాన్ని కప్పిపుచ్చుక ునేందుకు మాజీమంత్రి హరీష్?రావుకు నోటీసులు ఇచ్చి విచారణ పేరుతో మభ్యపెట్టే ప్రయత్నాలను, కాంగ్రెస్? డైవర్షన్? పాలిటిక్స్?ను యావత్? ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్?ఎస్? పార్టీ అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీ అని ప్రజల కోసమే పార్టీ ఉంటుందనే విషయాన్ని



గుర్తించాలన్నారు. హరీష్?రావుకు నోటీసులు ఇస్తే జంకిపోతారని అనుకుంటున్నారేమో కానీ బీఆర్?ఎస్?శ్రేణులు ఉవ్వెత్తున ఎగిసిపడి ఈ సింగరేణి సంస్థను కాపాడుకుంటున్నారు. తెలంగాణ ఆవిర్భావంలో సింగరేణిది సింహ భాగం ఉందని ప్రజలు అర్థం చేసుకున్నారని, వేల కోట్లు సంపాదించుకున్న విషయం ప్రజలకు తెలుసునని ఇక దోపిడికి పాల్పడితే ఉపేక్షించ మన్నారు. బీఆర్?ఎస్? పార్టీ జెండాలు కూలుస్తం,..గద్దెలను కూల్చివేస్తం పార్టీశ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తమంటూ రేవంత్?రెడ్డి పిచ్చికూతలు కూస్తే ఎవరు భయపడరన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పట్టిన చీడ చెదలు అయిన తెలుగుదేశం పార్టీని మళ్లీ తీసుకురావాలని దావోస్?లో గురుశిష్యుల కార్యాచరణ కుట్రలను యువత గమనిస్తూనే ఉన్నారన్నారు. టీబీజీకేఎస్?, బీఆర్?ఎస్? సంయుక్తంగా పోరాటం చేసి సంస్థను కాపాడుకుంటామని, ఇప్పటికే సింగరేణి కార్మికులకు అనేక ఆశలు ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేశారన్నారు.

సింగరేణి డబ్బులను దుబారా ఖర్చులకు వెచ్చిస్తే ఉపేక్షించేది లేదని, సైట్? విజిట్?ద్వారా వేల కోట్లు కొల్లగొట్టాలనే కుట్రను వీడాలని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు. ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా లో ఓసీపీ-1 ఫిట్ సెక్రటరీ గిటకు శ్రీనివాస్, బేస్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ భోగం పూర్ణాకర్, సెంట్రల్ కమిటీ నాయకులు బోయినపల్లి శ్రీకాంత్ రావు, అల్లం తిరుపతి,సిహెచ్.శ్రీనివాస్, ఇజ్జగిరి భూమయ్య, ఏం.శ్రీనివాస్, బిఆర?స్ పార్టీ శ్రేణులు పూదరి సత్యనారాయణ గౌడ్, శంకేసి రవీందర్, మాదర బోయిన కుమార్ యాదవ్, వేగోళం శంకర్ గౌడ్, శంకర్ లాల్, కాపురబోయిన భాస్కర్, రచ్చపల్లి శ్రీనివాస్, యాకూబ్, దామర శ్రీనివాస్, ఓసీపీ-2 నుంచి సెంట్రల్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి , డివిజన్ కమిటీ నాయకులు దాసరి మల్లేష్ ,గండి శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ వేముల రవిశంకర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ వీరగోని సంతోష్ గౌడ్ , డివిజన్ మరియు ఫిట్ కమిటీ నాయకులు వేగోళపు శ్రీనివాస్, సుదాటి సుగుణాకర్ రావు, రవీందర్, పిడుగు సురేష్, పూజారి కిరణ్ కుమార్, మహేష్, బండి రాజేష్, మాలోత్ తిరుపతి, కొప్పుల సురేష్, వివి గౌడ్, ఫిట్ సెక్రటరీ, తిప్పారపు తేజ కుమార్, బ్రాంచ్ సెక్రటరీ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం కార్యక్రమం

**సూర్య, కొడిమ్యాల**



మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-5లో బుధవారం సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి,వార్డు మెంబర్ రాపర్తి నర్సింగరావు చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనుల కోసం స్టోన్ పరిశీలన

**సూర్య, వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి పనులలో భాగంగా, నిర్మాణానికి వినియోగించనున్న స్టోన్?ను పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంఎస్ శంకర్ (సివిల్ ఇంజనీర్), పీ గణేశన్ (స్థపతి)తో పాటు కాంట్రాక్టర్ జగన్ మోహన్ రెడ్డి బృందం పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోటప్పకొండ ,బల్లికుర్వ ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి తీసుకురానున్న స్టోన్ నాణ్యతను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనులు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో చేపట్టే ఉద్దేశంతో, ఈ స్టోన్ నమూనాలను ఐఐటి చెన్నైకు పంపించి నాణ్యత పరీక్షలు (టెస్టులు) నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

# ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి: కోనేటి నాగరాణి

**సూర్య తిమ్మాపూర్**



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగరాణి పిలుపునిచ్చారు. బుధవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ, పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 28 వరకు హైదరాబాద్?లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో మహాసభలు జరుగుతాయని, 25న ఎన్టీఆర్ గార్డెన్స్?లో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. మహిళల హక్కులు, భద్రత, గౌరవం కోసం ఐద్వా నిరంతరం పోరాటాలు చేస్తోందని, మహిళలను రెండవ పౌరులుగా చూడడాన్ని ఖండించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 25న జరిగే బహిరంగ సభకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రవ ంలో ఐద్వా నాయకురాలు మాతంగి సుమలతతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మార్కండేయ దేవాలయంలో శివ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో బుధవారం మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శివ భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గణపవరపు మల్లికార్జున శర్మ మార్కండేయ మహర్షికీ ప్రత్యేక పూజలు నిర్వహించి,ఈ సందర్భంగా మార్కండేయ మహర్షి యొక్క జన్మ వృత్తాంతాన్ని వివరించి,వారి అద్భుతమైన లీలలను భక్తులకు కథా రూపంలో తెలియజేశారు. పూజానంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ రాజేశం,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్,కార్యదర్శి కడుకుంట్ల నరేష్,కోశాధికారి ఆడెపు నర్సయ్య, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,సహాయ కార్యదర్శులు అనుమల్ల చంద్ర తేజ, గంట్యాల ప్రవీణ్, తాటిపాలు విశ్వనాథం, అష్టమ వాడ పెద్దలు, గూడూరి పొట్టన్న, కట్టేకోల భాస్కర్,శ్రీను,వాసం నర్సయ్య,మాచర్ల మారుతి,మాజీ పదాదీ కారులు మామిడాల లక్ష్మీనారాయణ,కడకుంట్ల ప్రభాకర్,అనుమల్ల రమణ, పద్మశాలి కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# బి-జోన్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో జనవరి 25, 26వ తేదీల్లో బి-జోన్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు. ఇట్టి టోర్నమెంట్ బ్రోచర్ ను కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ మంథని సిఐ బి రాజుతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లోని జేఎన్టీయూహెచ్, యూనివర్సిటీ పరిధిలోని బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ కళాశాలల టీంలు టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయి. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో మ్యాట్ పైన టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు క్లబ్ నిర్వాహకులు ఎల్.సత్యనాయక్, బి. లక్ష్మణ్, బి.శ్రీనివాస్ తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఉచితంగా బసతో పాటు భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కేసులు నమోదు

**-ధర్మారం ఎస్ ఐ ప్రవీణ్ కుమార్**

**సూర్య ధర్మారం**



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం నాడు విలేకరులతో అయన మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుపడితే డ్రంక్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడవద్దని, ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ఓవర్ స్పీడ్ తో వాహనాలు నడపవద్దని సూచించారు. అలాగే మైనర్లు వాహనాలు నడపవద్దని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.



# గన్నేరువరంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు.

**- పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ**

**సూర్య గన్నేరువరం**

మండల కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పద్మశాలీల కుల దైవమైన మార్కండేయుని జయంతి సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు తేల్ల రవీందర్, గౌరవ అధ్యక్షుడు తేల్ల చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు మచ్చ బాలరాజు, ప్రధాన కార్యదర్శి సబ్బని మహేష్, కోశాధికారి వొడ్నాల అంజయ్య, కార్యదర్శి వేముల రవి, సంయుక్త కార్యదర్శి తెల్ల లక్ష్మణ్, ముఖ్య సలహాదారులు తెల్ల అంజయ్య, వెంగళ కమల మనోహర్, సభ్యులు బూర రామకృష్ణ, బూర శ్రీనివాస్, బూర వెంకటేశ్వర్, బూర తిరుపతి, తెల్ల భాస్కర్, తెల్ల బక్కయ్య, బూర లక్ష్మణ్, గాలి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి ప్రొసీడింగ్స్ పంపిణీ

**సూర్య కొడిమ్యాల**

మండలం గంగారంతండాలో బుధవారం గృహజ్యోతి పథకానికి అర్హులైన లబ్ధిదారులకు విద్యుత్ శాఖ అధికారులు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ నాయక్,లైన్ మెన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

## - వేములవాడ 24వ వార్డులో రేగుల మల్లికార్జున్ పోటీ



**సూర్య, వేములవాడ**

రానున్న వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 24వ వార్డు కౌన్సిలర్?గా భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత రేగుల మల్లికార్జున్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం వార్డు ప్రజలను కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రజల అభిప్రాయం, వారి సూచలనల మేరకు 24వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. భారతీయ జనతా పార్టీలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మల్లికార్జున్ పార్టీలకతీతంగా వివాదరహితుడుగా మంచి పేరు సంపాదించుకున్నారు. వేములవాడ మున్సిపల్ చైర్మన్ పదవి ఈసారి బీసీ జనరల్ రిజర్వేషన్ కావడంతో ఆయన ఇక్కడి నుండి గెలిస్తే పార్టీ నుండి చైర్మన్ గా అవకాశం రావచ్చుననే ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో వార్డు ప్రజలు సైతం మల్లికార్జున్ నాయకత్వాన్ని బలపరుస్తూ పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆయన పోటీ దాదాపు ఖరారు కావడంతో తనదైన శైలిలో ప్రచారం మొదలుపెట్టారు. గెలుపే లక్ష్యంగా "ప్రజా సేవకై వస్తున్నా మీ బిడ్డగా ఆశీర్వదించండి" అనే నినాదంతో ఆయన ప్రజల ముందుకు వెళ్లుతున్నారు. మంచితనానికి మారుపేరుగా గుర్తింపు పొందిన రేగుల మల్లికార్జున్, ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ తోడుగా నిలిచే నాయకుడిగా వార్డులో విశేష ఆదరణ పొందుతున్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం అంకితభావంతో పనిచేసే వ్యక్తిత్వం ఆయన ప్రత్యేకతగా స్థానికులు పేర్కొంటున్నారు. సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, పేదలు-మధ్యతరగతి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేసిన అపారమైన అనుభవం ఆయనకు ఉంది. ముఖ్యంగా 24వ వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమం, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల మెరుగుదలే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఇలాంటి మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే వార్డు సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు మెరుగ్గా అందుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తన సమస్యలుగా భావించే నాయకుడిగా రేగుల మల్లికార్జున్ పేరు వార్డులో విస్తృతంగా చర్చకు వస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ద్వారా వేములవాడ పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిధుల మంజూరుకు తమ పార్టీ తరుపున ఎల్లవేళలా కృషి చేస్తామని ఆయన ప్రజలకు తెలియజేస్తున్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి 24వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజార్టీ తో గెలిపించాలని మల్లికార్జున్ కోరుతున్నారు.

# 'శౌర్య' ఇండోర్ గేమ్స్ హాల్‌ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమంలో భాగంగా, వారి మానసిక ఉల్లాసం కోసం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన 'శౌర్య' ఇండోర్ గేమ్స్ హాల్?ను బుధవారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అధికారికంగా ప్రారంభించారు. కమిషనరేట్ లోని అస్త్ర కన్వెన్షన్ హాలు పక్కన గతంలో వాడుకలో లేక, అచేతనంగా ఉన్న పాత యూనిట్ హాస్పిటల్ భవనాన్ని సీపీ ప్రత్యేక చొరవతో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దారు. దీనికి 'శౌర్య ఇండోర్ గేమ్స్ హాల్' అని నామకరణం చేసి, సిబ్బందికి అన్ని రకాల క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా పునర్నిర్మించారు. ఈ క్రీడా వేదికలో అధికారులు, సిబ్బంది కోసం ఈ క్రింది వసతులను కల్పించారు. టేబుల్ టెన్నిస్, స్నూకర్స్, క్యారం బోర్డ్స్ ?మసాజ్ చైర్ (విశ్రాంతి కోసం), టీవీ హాల్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఈ ఇండోర్ గేమ్స్ హాల్ హోమ్ గార్డ్ స్థాయి నుండి కమిషనర్ వరకు అందరికీ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. నిరంతరం విధులతో బిజీగా ఉండే పోలీసులు తమ మానసిక ఒత్తిడిని దూరం చేసుకునేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, తద్వారా వారు మరింత ఉత్సాహంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. పోలీసుల ఆరోగ్యం, మానసిక ఉల్లాసంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఈ హాల్?ను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు కమిషనరేట్ సిబ్బంది సీపీకి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీంరావు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు మరియు కరీంనగర్ కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**సూర్య, హుజురాబాద్**

ఉద్యోగులు తమ విద్యుత్ ధర్మాన్ని నెరవేరుస్తూ వివిధ సందర్భాల్లో క్రీడల్లో పాల్గొనాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నాగార్జున డైరీ ఉద్యోగులకు క్రీడల పోటీలు నిర్వహించారు. క్రీడలను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, నాగార్జున ఎండి. పుల్లూరు ప్రభాకర్ రావు, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, సామాజిక వేత్త వర్ధినేని రవీందర్ రావు, నాయకులు ఆర్కే రమేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగార్జున డైరీ ఎండి. పుల్లూరు ప్రభాకర్ రావు మాట్లాడుతూ... తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తామని, వారి మానసిక ఉల్లాసానికి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంతే కాకుండా మహిళ ఉద్యోగులకు ముగ్గుల పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ పోటీలతో పాటు పరుగు పందెం, షార్ట్ పుట్ తదితర క్రీడలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్ గణేష్, సీఈఓ కృష్ణ ప్రసాద్, ఏజీఎం ఆకునూరి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



# స్వశక్తి సంఘాల భవనాల నిర్మాణాలకు రూ:1.10 లక్షల మంజూరు.

## - ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**



మహిళా స్వశక్తి సంఘాల భవనాల నిర్మాణాలకు రూ: 1.10 లక్షలను ప్రభుత్వం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఫోన్ లో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. త్వరలో ఆ సంఘ భవనాలను భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు.

# సీఎం కప్ సన్నాహక సమావేశం

**సూర్య గన్నేరువరం**



తేదీ 22.01.2026 నుండి జరగబోవు సీఎం కప్ ను పురస్కరించుకొని సన్నాహక సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో సీఎం కప్ కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలో ఎంపీడీవో వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామానుజాచార్యులు స్పెషల్ ఆఫీసర్, ప్రణీత్ కుమార్, సురేందర్, రామయ్య, . ప్రవీణ, రమ, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# శాతవాహన 2026 కాలమానం విడుదల

**సూర్య కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయం నూతన సంవత్సర కాలమానాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి సి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మానకొండూరు శాసనసభ్యులు సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వి.నరేందర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పాల్గొని నూతన సంవత్సర కాలమానాన్ని అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, శాతవాహన విశ్వవిద్యాలయ విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఈ నూతన సంవత్సర కాలమానం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

# మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

**సూర్య చొప్పదండి**



తెలంగాణ సోషల్ టీచర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో మండల స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. మండల విద్యాధికారి మోహన్, రుక్మాపూర్ కాంప్లెక్స్ హెచ?ం విద్యాసాగర్ రావు ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన డి. ప్రియదర్శిని జెడ్పిహెచ?స్ రాగంపేట ప్రథమ, కె.శ్రీచరణ్ జెడ్పిహెచ?స్ రుక్మాపూర్ ద్వితీయ, ఏ.రిషి జెడ్పి హెచ్ ఎస్ గుమ్మలాపూర్ తృతీయ మరియు ఏ.గౌతం టిజీ మోడల్ స్కూల్ ప్రథమ, ఏ.సాయి స్నేహిత టిజి మోడల్ స్కూల్ ద్వితీయ విజేతలకు అప్రిసియేషన్ సర్టిఫికెట్స్ ఎంఈఓ మోహన్, హెచ?ం విద్యాసాగర్ రావు అందించారు. కార్యక్రమంలో సోషల్ ఫోరం బాధ్యులు ముల్కల కుమార్, గోరంటాల పుష్పలత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రంగోజు శ్రీనివాస్, లక్ష్మణ్ కుమార్, సముద్రాల అంజయ్య, కోట సమ్మయ్య, సిహెచ్ కనకయ్య, ఏ.రమేష్, ఏ.సావిత్రి, అస్మా, పిడి కృష్ణ పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాలలో జెఇఇ మెయిన్స్ ప్రవేశ పరీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జెఇఇ మెయిన్స్ ప్రవేశ పరీక్ష ప్రారంభమైంది. ఐదు రోజుల పాటు జరిగే పరీక్షలో మొదటి రోజున ఉదయం 69 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజర్ కాగా 68 మంది హాజరైనారు. సాయంత్రం జరిగిన పరీక్షలో 71 మందికి 70 మంది హాజరు కాగా గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ తెలిపారు. విద్యార్థులను పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన అనంతరమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. అలాగే పరీక్ష జరుగుతున్న ల్యాబ్లో జామర్లను సైతం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంథని సీఐ బి.రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఎస? దివ్య, పోలీసు సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

# పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలో శ్రీ చైతన్య విద్యార్థులచే పట్టణ పోలీసులు ట్రాఫిక్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యార్థుల చేత ట్రాఫిక్ అవగాహన గురించి వాహన దారులకు తెలియజేశారు. హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించిన వారికి ప్రశంస పూర్వకంగా అలాగే ధరించని వారికి హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలి అని తెలియజేస్తూ గులాబీ పుష్పాలను అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై సుప్రియ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ హెల్మెట్ ధరించాలని అన్నారు. విద్యార్థుల చేత ఈ కార్యక్రమం నిర్వహించడం వలన వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలుగుతుందని అన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కూడా వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించేలా చేయాలని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యార్థులను ప్రశంసించారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఎల్ ఓ సి అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన జల్లెల కుమారస్వామి, అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 500000 ఐదు లక్షల రూపాయలు,ఎల్ ఓ సి ధర్మపురి క్యాంపు కార్యాలయంలో



బుధవారం మంత్రి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించేందుకు సీఎం సహాయ నిధి ఏర్పాటు చేసిందని రాష్ట్రంలో నిరుపేద ప్రజలందరికీ. అండగా నిలుస్తుందని అన్నారు. సహకరించిన మంత్రి కి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కి కుమారస్వామి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జగిత్యాల జిల్లా కవులకు విజయవాడలో సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశ్రీ విజయవాడలో బుధవారం జరిగిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకి చెందిన రచయితలను, రచయిత్రిని ఘనంగా సన్మానించి, అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారంతో సత్కరించటం జరిగింది. రచయిత్రి విజయలక్ష్మి మారం. రచయితలు వోదెల. గంగాధర్, ఎర్రోజుల. రాజమౌళి, సంద. రాజేందర్ లను శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు, సి. ఇ. ఓ. కత్తిమండ. ప్రతాప్ గారు, పలువురు సాహితీ వేత్తలు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ లో శ్రీ శ్రీ కళావేదిక ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఉన్న కవులు, కళాకారులు దేశ, విదేశాల్లో ఉన్న వారిని గుర్తించి,వారి రచనలను ప్రోత్సహించడం, పాఠకులకు మంచి సాహిత్యాన్ని అందించడమే ముఖ్య ధ్యేయమని తెలిపారు. దీని వల్లనే సాహిత్యం మరింత ముందుకు వెళు తుశీదని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం,కార్యదర్శి ప్రతాప్, పలువురు ప్రముఖులు,పలు రాష్ట్రాల కవులు,రచయితలు సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యాలయంలో అట్టహాసంగా ప్రారంభమైన స్పోర్ట్స్ మీట్

**సూర్య రాయికల్**

రాయికల్ పట్టణంలోని ప్రగతి విద్యాలయంలో బుధవారం ఎంతో అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో



ప్రిన్సిపాల్ బాలె శేఖర్ పాల్గొని స్పోర్ట్స్ జెండాను ఆవిష్కరించి, పచ్చజెండా ఊపి మార్చ్ ఫాస్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు కేవలం పతకాలు గెలవడం లేదా బహుమతులు పొందడానికే పరిమితం కావని,విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం,సహనం,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి అని అన్నారు.విద్యార్థులు గెలిచినా, ఓడినా నిజమైన విజయం వారి ప్రయత్నం,నిబద్ధత, స్పోర్ట్స్?మాన్ స్పిరిట్?లోనే ఉందని స్పష్టం చేశారు.ఒక ఆటలో ఓటమి జీవితంలో ఓటమి కాదు. అది ఒక పాఠం మాత్రమేనని, ఈ రోజు మీరు నేర్చుకునే పాఠాలే రేపు మిమ్మల్ని విజేతలుగా నిలబెడతాయి అని పేర్కొన్నారు.క్రీడా పోటీల్లో అసూయకు చోటు లేకుండా సహకారం, భయానికి బదులుగా ధైర్యం, అహంకారానికి బదులుగా వినయాన్ని ప్రదర్శించాలని సూచించారు. ఈ రోజు మైదానంలో చూపే పట్టుదల రేపు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తిని ఇస్తుందని తెలిపారు.అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలె జయశ్రీ శేఖర్,అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మేనలో దొంగతనం

**సూర్య - కథలాపూర్**

మండలంలోని బొమ్మేన గ్రామంలో మంగళ వారం అర్ధరాత్రి దొంగతనం జరిగినట్లు ఎస్సై రవి కిరణ్ బుధవారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం తాళం వేసి ఉన్న బాలే లలిత, బాలే కళావతి, బాలే లాస్య ఇళ్లలో తాళాలు పగలగొట్టి చొరబడి దొంగతనం కు పాల్పడగా లాస్య ఇంట్లో నుండి రెండున్నర తులాల బంగారం , తులం వెండి ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలం ను పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్? తెలిపారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలోని బుగ్గారం మండలం, జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతివేడుకలను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, డిసిసి అధ్యక్షుడు గాజేంగి నందయ్య స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రహ్మ తన నుదుటిన 16 సంవత్సరాల ఆయుష్షు ఇచ్చినప్పటికి తను శివారాధన, భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో గురువుల పట్ల వినయ విధేయలతో యమధర్మరాజుని ఎదురించి చిరంజీవిగా నిలిచాడు. మార్కండేయ పురాణం రాసి నేడు మానవజాతికి ఆదర్శ ప్రాయుడయ్యాడని కొనియాడారు. నేడు మార్కండేయ పద్మశాలి నేతన్నల కుల దైవంగా పూజలందుకుంటున్నాడని కొనియాడారు. అనంతరం పద్మశాలి సేవా సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, పొలాస గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షు, కార్యవర్గ సభ్యులు తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదాలకు అజాగ్రత్త కారణం ఎస్సై దీకొండ రమేష్.

**సూర్య ఓదెల**

పోత్కపల్లి పోలీస్ ల ఆధ్వర్యంలో బుధవారం ఓదెల మోడల్ స్కూల్ , జూనియర్ కాలేజ్ లో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, ప్రాణనష్టం, కుటుంబాలపై పడే దుష్పరిణామాల గురించి వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం మత్తులో వాహనం నడపడం కేవలం చట్ట విరుద్ధమే కాకుండా, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదమని , ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ నీ వాడకూడదని మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, సరైన డ్రైవింగ్ లైసెన్సు ఉన్న వ్యక్తి మాత్రమే వాహనాలు నడపాలని రాంగ్ పార్కింగ్, ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి చర్యలు ప్రాణాలకే ముప్పు తెస్తాయని హెచ్చరించారు. విద్యార్థులతో రోడ్ సేఫ్టీ గురించి ప్రతిజ్ఞ చేయించారు. నోటీస్ బోర్డ్ లో రోడ్ సేఫ్టీ పోస్టర్స్ ని అతికించడం , ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ,సోషల్ మీడియాలో రోడ్ సేఫ్టీ గురించి పోస్టర్స్ ని షేర్ చేయడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు ప్రిన్సిపల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు ఎంపికైన రామకృష్ణ విద్యార్థులు

**సూర్య జగిత్యాల అర్బన్**





ఈనెల 27 నుండి కర్ణాటకలోని మైసూర్ నగరంలో నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు, శాతవాహన యూనివర్సిటీ జట్టులో స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు చెట్టె మనోజ్ బీకామ్ ,తపాలా హరీష్ బీఎస్సీ ఎన్నికై శాతవాహన యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇటీవల నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో వీరిద్దరూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాల జట్టును ద్వితీయ స్థానంలో నిలిపినారు. అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా ఇరువురు విద్యార్థులు వరుసగా జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికవ్వడం గమనార్హం. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ , డైరెక్టర్ పల్లెర్ల నరేష్ , ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, ఫిజికల్ డైరెక్టర్ సాయిచంద్ సిబ్బంది అభినందించారు.



## విద్యార్థుల్లో చదువు తో పాటు క్రీడల్లో సామర్థ్యాలు పెంపొందించాలి

**సూర్య రాయికల్**

విద్యార్థుల్లో చదువు తో పాటు క్రీడల్లో సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా తనిఖీ బృందం నోడల్ ఆఫీసర్ కొమ్మిడి లక్ష్మన్న సూచించారు.రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ,బాలికలు ,ఉర్దూ మీడియం పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను జిల్లా ప్యానల్ తనిఖీ బృందం బుధవారం పరిశీలించింది.తనిఖీలో భాగంగా పాఠశాలలోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు,రికార్డుల నిర్వహణ,మార్కుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం,తరగతి గదిలో బోధన విధానం తదితర అంశాలను వారు పరిశీలించి. తగిన సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఆటలు ఆడించారు.విద్యార్థులు వివిధ రకాల ఆటలు ఆడునట్లు ప్రోత్సాహం ఇవ్వాలని వారిలో క్రీడా సామర్థ్యాల పెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో తనిఖీ బృంద సభ్యులు లక్ష్మీరాం నాయక్,శ్రీనివాసరావు, దాసరి రామస్వామి,ధర్మేందర్,టి.శ్రీనివాస్,శ్రీధర్, రవీందర్,సంయుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,కాపు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు పి.గంగాధర్,పి.రమేష్ ఉపాధ్యాయులు పి.రాజశేఖర్ చెరుకు మహేశ్వరశర్మ,రాజమహ్మద్,ఎ.పద్మ జి.తరంగిణి,ఎ.రజిత.యస్.శోభ, రాజమహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## అల్గునూర్ బీఆరస్ కార్యకర్తల సమావేశంలో అసంతృప్తి వెల్లువ

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ నగరంలోని అల్గునూర్ 8వ డివిజన్ సెల్ బీఆర?స్ పార్టీ కార్యకర్తల సమావేశం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు గత రెండేళ్లుగా డివిజన్?కు అధ్యక్షుడు లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ నాయకులను నిలదీశారు. కార్యకర్తల ఫోటోలు ఫ్లెక్సీల్లో చోటు దక్కలేదని, తమను పూర్తిగా పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులకే టికెట్లు ఇవ్వాలని, ముఖ్యంగా యువకులకు అవకాశం కల్పించాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. టికెట్ పంపకాల అంశంపై సమావేశంలో వాగ్వాదం చోటుచేసుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. డివిజన్ ఇన్?చార్జి వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల పార్టీ రెండు సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. సమావేశంలో పాల్గొన్న రసమయి బాలకిషన్ కార్యకర్తలను శాంతింపజేస్తూ, పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని సూచించారు. పార్టీ శ్రేయస్సు కోసం అంతర్గత విభేదాలను పక్కన పెట్టి ఐక్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అయినప్పటికీ స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలన్న డిమాండ్?ను కార్యకర్తలు గట్టిగా వినిపించడంతో సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**సూర్య గంభీరావుపేట**

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మానేరు వాగునుండి అక్రమంగా ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండడంతో మూడు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసుకుని సీజ్ చేశామని తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ అనిల్ కుమార్ హెచ్చరించారు.

## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలి

**- ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించు కోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.జీ .ఎం కార్యాలయములోని సమావేశ మందిరం నందు సంబంధిత అధికారులతో బుధవారం నిర్వ హించిన సమీక్షా సమావేశంలో భద్రత, యంత్రాల పనితీరు, ఉత్పత్తి, ఉత్పాదక, రవాణా మొదలగు అంశాల పై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను రక్షణ తో సాధించు కోవాలని, భారీ యంత్ర లను పూర్తి స్థాయి లో ఉపయోగించు కోవాలని, అందుకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులు, ఆపరేటర్స్ సహకరించాలని అందుకోసం అందరం కలిసికట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించుకోవడానికి కృషి చేయాలని భద్రత విషయంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకూడదని, భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించుకోవాలని, అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫొంటింగ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శంకర్, ఐఇడి డిజియం బి.టి. మురళీ కృష్ణ, సి హెచ్పి డిజియం కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, విభాగాధిపతులు రాజా రెడ్డి, రాజేంద్ర కుమార్, సుదర్శనం, రవి చరణ్, రాజేశ్వరి, మేనేజర్లు పాపయ్య, కె.వి.రామరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులతోనే ఆత్మహత్య...

**- కొడుకు పోలీసులకు ఫిర్యాదు**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన మొనరీ రాధమ్మ (61) కెనాల్ కాలువలో పడి మంగళవారం ఆత్మ హత్య చేసుకుంది. కాగా రాధమ్మ కొడుకు మొనారి మహేందర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వేధింపుల తోనే తల్లి ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాధమ్మకు స్వస్థలమైన గొల్లపల్లి (కమాన్పూర్ మండలం)లో ఓటు హక్కు ఉండగా, ప్రస్తుతం నివ సిస్తున్న రంగాపూర్ గ్రామం పెద్దపల్లి మండలంలో కూడా ఓటు వేశావని బెదిరించారు. రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్ కు ఓటు వేశావని, ఆయన సమీప ప్రత్యర్థి కలవైన నరేందర్ (కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి) ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రెండు గ్రామాల్లో ఓటు హక్కు వినియోగించుకున్న అంశంపై ఈనెల 28వ తేదీన వివరణ ఇవ్వాలంటూ ఎన్నికల అధికారి మా తల్లి కి నోటీసు జారీ చేశారు. నోటీసు రావడంతోనే ఆత్మహత్య చేసుకున్నారని, దీని కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఫిర్యాదులో కోరారు. మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై మల్లేశం తెలిపారు.

## రూ.05 లక్షల ఎల్.ఓ.సి అందజేత

**- జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో గుండె శస్త్రచికిత్స నిమిత్తం చికిత్స పొందుతున్న రోగికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) కింద రూ.05 లక్షల మంజూరు పత్రాన్ని అందజేశారు. రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సూచనల మేరకు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో ఈ ఎల్.ఓ.సి మంజూరు చేయడం జరిగింది.జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ చేతుల మీదుగా రోగి బంధు వులకు మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాప పాల కోసం ఆర్థిక సహాయం.....

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఢిల్లీ ఉమాదేవి పాపకు జన్మనిచ్చిన కొద్ది గంటల్లోనే తల్లి మృతి చెందింది. పాప పాల డబ్బాల కోసం 3000 -/రూపాయలు పెద్దపల్లి ఐటిఐ వాకర్ అసోసియేషన్ సభ్యులైన కంకటి శ్రీనివాస్ సహకారం తో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య,గండు వెంకన్న, ఒడియ గోపాల్, సయ్యద్ ఆతిఫ్ పాల్గొన్నారు.

## సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు, లాలపల్లి గ్రామాల్లో జరగనున్న సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లను బుధవారం ప్రజాప్రతినిధులు, అధికా రులు కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి జాతర ప్రాంగణంలో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని, భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండే లా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరను ఘనంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, జాతర కమిటీ సభ్యులు సమన్వయం తో పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు ఎస్సై మధుకర్, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, లాలపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలోని 33/11 కే విద్యుత్ సబ్ స్టేషన్లో బుధ వారం కాట్నపల్లి సుల్తానాబాద్ ఎలిగేడు కణుకుల విద్యుత్ సబ్స్టేషన్ల పరిధి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగ దారుల చైర్మన్ వేణు గోపాల చారి మాట్లాడుతూ ఈ లోకల్ కోర్టులో వినియోగదారులు రైతుల నుంచి నేరుగా ఫిర్యాదులు తీసుకొని వెంటనే పరిష్కారం చేస్తున్నా మని తెలిపారు.విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్దీ కరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించ వచ్చునని పేర్కొన్నారు. ప్రతి మండలంలో నూతనంగా ఎంపికైన సర్పం చులు ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న సమ స్యలను పరిష్కరించుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వేణు గోపాల చారి, టెక్నీకల్ మెంబర్లు దేవేందర్, రమేష్ వివిధ సబ్ స్టేషన్ల ఏఈలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- గోదావరిఖని టూ టౌన్ సీఐ ఎన్. ప్రసాద్ రావు.**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం రోజునా 8వ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్?లో గోదావరిఖని టూ టౌన్ సీఐ ఎన్.ప్రసాద్ రావు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోటార్ వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలను తప్ప నిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు హెల్మెట్ క్లిప్ సరిగా బిగించుకోవాలని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదక రమని తెలిపారు. అలాగే పిలియన్ రైడర్ కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.కార్లు ఇతర ఫోర్ వీలర్ వాహనాలు నడిపే వారు కచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మైనర్ పిల్లలు వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ సిగ్నల్స్?ను గమనిస్తూ వాహనం నడపాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగి కుటుంబాలు చిన్నబిన్నమవుతాయని తెలిపారు.వేగం కాదు, భద్రతే మన ప్రధాన లక్ష్యమని సీఐ ఎన్. ప్రసాద్ రావు అన్నారు.

## కెమెరాలో బంధించిన పక్షుల చిత్రాల క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య బోయినపల్లి**



మాజీ రాజ్యసభ సభ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధినేత జోగినపల్లి సంతోష్ కుమార్ స్వయంగా తాను కెమెరాలో భంధించిన పక్షులు చిత్రా లను కలిపిన 2026 క్యాలండర్లను బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని బిఆరస్ పార్టీ కార్యాలయంలో ప్రారంభిం చారు. మండల నాయకులు కార్యకర్తలకు అందించారు.బిఆరస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య ,మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య ,ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్ ,మాజీ సర్పంచ్ చిందం రమేష్, మండల నాయకులు ముద్దం రవి కమల్ గౌడ్ ,భీమనాతుని రమేష్, కన్నం సాగర్, సుద్దాల రవీందర్, గురజాల కోటి, జంగిటి సంజీవ్, తొంటి మధు, చెందు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేసిన నూతన పాలకవర్గం..

**- హర్షం వ్యక్తం చేసిన ప్రజలు...**

**సూర్య, ముస్తాబాద్**



మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి కూడలి,ప్రధాన రహదారి రోడ్డుపై గత కొంతకాలం గా గుంతలు ఏర్పడి ప్రమాదభరితంగా మారాయి.వాహన దారుల అవస్థలు గ్రహించిన నూతన పాలకవర్గం బుధవారం రోజున తారుతో గుంతలు పూడ్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు...ఇక ముందు ప్రమా దాలు జరగకూడదనే ఉద్దేశ్యం తోనే గుంతలను పూడ్చివేశామని తెలి పారు.మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తమదైన శైలిలో మండల ప్రజలకు అన్ని విధాలుగా,ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న నూతన పాలకవర్గం సేవలపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఓబులాపూర్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన నాల్గవ వార్డ్ సభ్యులు

**- ప్రారంభించిన ఎస్సై - వార్డు సభ్యునికి అభినందనలు**

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని ఓబులాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీ మేరకు సిసి కెమెరాలు నాల్గవ వార్డు సభ్యులు నూకల శ్రీశైలం ఏర్పాటు హామిని నెరవేర్చాడు. హనుమాన్ ఆలయం ఆవరణలో ఏర్పాటు సీసీ కెమెరాల ప్రారంభో త్సావానికి ముఖ్య అతిథిగా ఇల్లంత కుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా ప్రారం భింపచేయించారు.శ్రీశైలం ను ఎస్సై, సర్పంచ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వికృతి స్నేహా లక్ష్మారెడ్డి,పంచాయతీ కార్యదర్శి,వార్డ్ సభ్యులు, గ్రామస్థులు, యువ కులు, మహిళలు, పాల్గొన్నారు

## పెట్రోల్ బంకులలో నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు పాటించాలి

**- వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం**

**సూర్య, వేములవాడ**

పెట్రోల్ బంక్ యజమానులు తమ బంక్ లో నో హెల్మెట్, నో పెట్రోల్ ను అమలు చేయాలని వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రాజం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు ప్రతీ బంక్ యజమాని బాధ్యత తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా మండలం లోని పెట్రోల్ బంక్ యజమానుల కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ప్రాణ నష్టం జరిగేది ద్విచక్ర వాహన దారులకేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని, వాహన దారులు హెల్మెట్ కచ్చితంగా పెట్టుకొని వాళ్ళ ప్రాణ రక్షణ చేసుకునే విధంగా చేయుటకు ఈ నో హెల్మెట్ నో పెట్రోల్ విధానం ను ప్రతీ ఒక్క ప్రయాణికుడు విధిగా పాటించాలని కోరారు.

# ప్రత్యేకతను నిలుపుకున్న కమిషనర్ సమ్మయ్య

## - హుజురాబాద్ కు గుర్తింపు

**సూర్య, హుజురాబాద్.44**

హుజురాబాద్ మునిసిపల్ చరిత్రలో ఎంతోమంది కమిషనర్ లు వచ్చి పని చేసినప్పటికీ గత ఏడాది కమిషనర్ గా వచ్చిన కేంసారపు సమ్మయ్య మాత్రం మిగతా కమిషనర్ల కన్నా విధి నిర్వహణ లో తన ప్రత్యేకతను నిలుపుకోవడమే కాకుండా హుజురాబాద్ మునిసిపాలిటీకి ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. గత ఏడాది 28వ తేదీన హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కేశీ సారపు సమ్మయ్య మాత్రం అనతి కాలంలోనే హుజురాబాద్ మున్సిపాలిటీలో ఆస్తి పన్ను 100 శాతానికి పైగా 2.64 కోట్ల రూపాయలు వసూలు అయ్యే విధంగా తాను పని చేస్తూ కార్యాలయ ఉద్యోగులను పనిచేయిస్తూ రాష్ట్రంలోనే హుజురాబాద్ మున్సిపాలిటీకి మొదటి స్థానం వచ్చే విధంగా కృషి చేశారు. ఆస్తిపన్ను వసూలులో రాష్ట్రంలోని మునిసిపాలిటీలో మొదటి స్థానం హుజురాబాద్ కు రావడంతో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 1.50 కోట్ల రూపాయల గ్రాంట్ ను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో హుజురాబాద్లో ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న మోడల్ చెరువు గుండ్ల చెరువు గంగనకుంట లను శుభ్రం చేసి రికార్డు నెలకొల్పారు. మునిసిపాలిటీ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కాలం నుండి మామూలు పనులతో పాటు హుజురాబాద్ పట్టణానికి ప్రత్యేక స్థానం కల్పించే విధంగా స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నెలరోజులపాటు నిర్వహించి పట్టణంలోని పలు వీధులను శుభ్రం చేయించారు. కేవలం మున్సిపల్ సిబ్బందితో కాకుండా ప్రజలను భాగస్వాములు చేస్తూ ఈ పని చేయడం అనేక మంచి ఫలితాలను ఇచ్చింది.



### - నెల రోజులు సమ్మర్ క్యాంపు

వేసవికాలంలో పిల్లలు చెడుదారులు పట్టకుండా వారికి ఇతర వ్యాపకాలు పట్టకుండా నెల రోజులపాటు వారికి సమ్మర్ క్యాంపు దాతల దాతల సహకారంతో నిర్వహించారు. నెలరోజుల పాటు హుజురాబాద్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల పిల్లలు సైతం సమ్మర్ క్యాంపు వచ్చి కరాటే డాన్స్ క్యారం హాకీ వాలీబాల్, బాస్కెట్బాల్ కోకో లాంటి అనేక ఆటలు ఆడించడమే కాకుండా దాతల తోడ్పాటుతో వారికి ప్రతిరోజు అల్పాహారం అందే విధంగా ప్రయత్నం చేశారు.

### - స్వచ్ఛ ఎగ్జిబిషన్

పర్యావరణ పరిశుభ్రత పరిరక్షణ పట్ల పిల్లలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో హుజురాబాద్ పట్టణంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులకు ట్రస్మా సహకారంతో స్వచ్ఛ ఎగ్జిబిషన్ నిర్వహించి వారికి పర్యావరణం పై అవగాహన కల్పించారు.

### - తడి చెత్త పొడి చెత్త కొనుగోలు

పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు చెత్తను సేకరించడం పరిపాటి కానీ మున్సిపల్ కమిషనర్ గా సమ్మయ్య పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సేకరించడంతోపాటు పొడి చెత్తను ప్రజల నుండి రెండు సార్లు కొనుగోలు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. పొడి చెత్తను కిలోకు ఏడు రూపాయల చొప్పున ప్రజల నుండి కొనుగోలు చేసి వారికి డబ్బులు అందించారు. దీనివల్ల ప్రజల్లో పరిశుభ్రత పట్ల అవగాహన పెరిగింది.





### - అందమైన డివైడర్లు

హుజురాబాద్ పట్టణంలో గతంలో ఉన్న డివైడర్లలో క్రోనోకోట్రాప్స్ చెట్లను తొలగించి వాటి స్థానంలో అందంగా వివిధ రకాల మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తూ హుజురాబాద్ పట్టణానికి అందాన్ని తీసుకొని వచ్చారు. పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచేందుకు వ్యాసరచన పోటీలు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయశీ లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, పరిసరాలను పరిశుభ్రంగా తయారు చేశారు. సమస్యలను పరిష్కారం చేయడంలో మిగతా సిబ్బందితో కలిసి ఉండేవారు. భారీ వర్షాలు కురిసిన సందర్భంలో హుజురాబాద్ కు భారీ నష్టం కలగకుండా ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. కొన్ని సందర్భాల్లో కొంతమంది వ్యక్తులకు పనిచేయలేదని విమర్శలు,ఆరోపణలు వచ్చినప్పటికీ , హుజురాబాద్ మున్సిపాలిటీకి మాత్రం ప్రత్యేక గుర్తింపు తేవడంలో ఆయన పాత్ర ఎంతో ఉంది.

## అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం కార్యక్రమం

**సూర్య, కొడిమ్యాల**

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-5లో బుధవారం సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి,వార్డు మెంబర్ రాపర్తి నర్సింగరావు చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనుల కోసం స్టోన్ పరిశీలన

**సూర్య, వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి పనులలో భాగంగా, నిర్మాణానికి వినియోగించనున్న స్టోన్‌ను పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంఎస్ శంకర్ (సివిల్ ఇంజనీర్), పీ గణేశన్ (స్థపతి)తో పాటు కాంట్రాక్టర్ జగన్ మోహన్ రెడ్డి బృందం పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోటప్పకొండ ,బల్లికుర్వ ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి తీసుకురానున్న స్టోన్ నాణ్యతను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనులు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో చేపట్టే ఉద్దేశంతో, ఈ స్టోన్ నమూనాలను ఐఐటీ చెన్నైకు పంపించి నాణ్యత పరీక్షలు (టెస్టులు) నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

## ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి: కోనేటి నాగరాణి

**సూర్య, తిమ్మాపూర్**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగరాణి పిలుపునిచ్చారు. బుధవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ, పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 28 వరకు హైదరాబాద్?లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో మహాసభలు జరుగుతాయని, 25న ఎన్టీఆర్ గార్డెన్స్?లో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. మహిళల హక్కులు, భద్రత, గౌరవం కోసం ఐద్వా నిరంతరం పోరాటాలు చేస్తోందని, మహిళలను రెండవ పౌరులుగా చూడడాన్ని ఖండించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 25న జరిగే బహిరంగ సభకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు మాతంగి సుమలతతో పాటు పలువురు పాల్గొన్నారు.




## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై లిరామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్‌లి సంబంధిత అధికారులతో బుధవారం జీ.ఎం కార్యాలయము నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జనవరి 26న నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము అనంతరం పాఠశాల విధ్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్టోటుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫొంటింగ్, ఐఈ డీజీయం బి.టి. మురళీ కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజారెడ్డి, డి.జనార్ధన రెడ్డి, రాజేంద్ర కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రోగాలే...డ్యూటీ చేసేది ఎలా

### - పని చేయలేనన్న అంటగడుతున్న అధికారులు

### - సింగరేణి లో ఇదో విచిత్రం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో నిన్నటి మొన్నటి వరకు అసలు ఏ రోగం లేకున్నా పైరవీలు ఉంటే చాలు అన్ ఫిట్ అయ్యేవారు. కానీ నేడు విచిత్రం ఏమిటంటే అన్ని రోగాలు ఉన్న అన్ ఫిట్ చేయరు. ఇలాంటి పరిస్థితి అధికారుల గని కార్మికుడికి చేదు అనుభవం ఎదురైంది. రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన మట్ట గట్టయ్య కు శరీరం నిండా వ్యాధులు ఉన్నాయి. గత పది నెలల క్రితం గుండె బైపాస్ సర్జరీ జరిగింది. కడుపులో ప్రాంక్రసిస్ తీసేసి రెండు పైపులు వేశారు. ఎడమ కన్ను కానరాదు. షుగర్, బీపీ ఉంది. యూరినల్ సమస్య తీవ్రంగా ఉంది. ప్రతి నిత్యం హాస్పిటల్ చుట్టూ తిరిగే ఇతను గత సంవత్సరం అక్టోబర్-23న మెడికల్ అన్ ఫిట్ కు వెళ్లారు. కాగా డిసెంబర్-27వ తేదీన ఆరోగ్య రీత్యా నీవు అండర్ గ్రౌండ్ లో పని చేయలేవు, సర్ఫేస్ లో పని చేస్తావని లేఖ పంపారు. తాను పని చేయలేనని సెంటినరీ కాలనీ లోని జీఎం కార్యాలయంలో బైఠాయించగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, నాయకులు ఆయనతో మాట్లాడారు. యాజమాన్యం తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## మార్కండేయ దేవాలయంలో శివ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో బుధవారం మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శివ భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గణపవరపు మల్లికార్జున శర్మ మార్కండేయ మహర్షికీ ప్రత్యేక పూజలు నిర్వహించి,ఈ సందర్భంగా మార్కండేయ మహర్షి యొక్క జన్మ వృత్తాంతాన్ని వివరించి,వారి అద్భుతమైన లీలలను భక్తులకు కథా రూపంలో తెలియజేశారు.పూజానంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ రాజేశం,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్,కార్యదర్శి కడుకుంట్ల నరేష్,కోశాధికారి ఆడెపు నర్సయ్య, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,సహాయ కార్యదర్శులు అనుమల్ల చంద్ర తేజ, గంట్యాల ప్రవీణ్, తాటిపాలు విశ్వనాథం, అష్టమ వాడ పెద్దలు, గూడూరి పొట్టన్న, కట్టేకోల భాస్కర్,శ్రీను,వాసం నర్సయ్య,మాచర్ల మారుతి,మాజీ పదాధి కారులు మామిడాల లక్ష్మీనారాయణ,కడకుంట్ల ప్రభాకర్,అనుమల్ల రమణ, పద్మశాలి కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

**సూర్య, చొప్పదండి**

తెలంగాణ సోషల్ టీచర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో మండల స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు.మండల విద్యాధికారి మోహన్,రుక్మాపూర్ కాంప్లెక్స్ హెచ?ం విద్యాసాగర్ రావు ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు.జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన డి. ప్రియదర్శిని జెడ్పిహెచ?స్ రాగంపేట ప్రథమ,కె.శ్రీచరణ్ జెడ్పిహెచ?స్ రుక్మాపూర్ ద్వితీయ,ఏ.రిషి జెడ్పి హెచ్ ఎస్ గుమ్మలాపూర్ తృతీయ మరియు ఏ.గౌతం టీజీ మోడల్ స్కూల్ ప్రథమ,ఏ.సాయి స్నేహిత టిజి మోడల్ స్కూల్ ద్వితీయ విజేతలకు అప్రిసియేషన్ సర్టిఫికెట్స్ ఎంఈఓ మోహన్,హెచ?ం విద్యాసాగర్ రావు అందించారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ డి. వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో జనరల్, వోకేషనల్ కలిపి మొత్తం 7 వేల 965 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 22 పరీక్ష కేంద్రాలలో ఇంటర్ థియరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివే ఇంటర్ విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలో పనిచేసే ఇన్విజిలేటర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్డిఓ గంగయ్య, ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్,రమేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత కలెక్టరేట్ లోని గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి జాతీయ పతాక ఆవిష్కరణ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు.ఏఎన?ం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా అందజేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గణతంత్ర దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చందుర్తి నూతన ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా లింగాల తిరుమల్

**సూర్య చందుర్తి**



చందుర్తి నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని మంగళవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల లింగయ్య ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే హెచ్ - 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా సమక్షంలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా లింగాల తిరుమల్, ఉపాధ్యక్షులు గా రాజూరి విష్ణు, ప్రధాన కార్యదర్శి గా మ్యాకల కొమురయ్య, కోశాధికారిగా మేడిశెట్టి మధు, కార్యదర్శి గా వంకాయల కార్తీక్, కొడగంటి గంగాధర్, కమిటీ కార్య నిర్వాహకులు గా నక్క యాకుబ్, గౌరవ అధ్యక్షులుగా లింగాల లింగయ్య, ఏనుగుల కృష్ణ, గౌరవ సలహాదారులు గొట్టే మనోహర్, కార్యవర్గ సభ్యులు రాజూరి సద్గుణ చారి, రాజురి రఘురాం, బొట్లవార్ శ్రీనివాస్, మర్రి నిశాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ ముందుగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్, టియుడబ్ల్యూజేహెచ్ - 143 సంఘం జర్నలిస్టుల హక్కుల కోసం, సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఇటీవల జర్నలిస్టుల అక్రిడేషన్ విషయంలో ముందుండి కొట్లాడిన ఘనత మనదని అన్నారు. చందుర్తి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం సంతోషకరమని రాబోవు రోజుల్లో జర్నలిస్టుల హక్కుల కొరకు, వారి సంక్షేమం కోసం సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అలీ, విజయ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ జయంతి ఉత్సవము

**సూర్య బోయినపల్లి**



మండలంలో భక్త మార్కండేయ జయంతి ఉత్సవమును పద్మశాలి సమాజ సేవా సంఘం, కొత్తపేట ఆధ్వర్యంలో ఉత్సవ కార్యక్రమం సీతారామాంజనేయ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించనైనది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోయిన్పల్లి మండలం పద్మశాలి సమాజ సేవా సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జ క్కని లక్ష్మీనారాయణ బిల్ల సత్యం మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భక్త, మార్కండేయుడు శివ భక్తుడని, శివనామ స్మరణవల్ల మృత్యుంజయుడు అయ్యాడని పద్మశాలి కుల బాంధవుల ఆరాధ్య దైవమని అన్నారు. ఉత్సవంలో మంగళహారతు లతో మహిళలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ కమిటీ గౌరవాధ్యక్షులు ద్యా వనపల్లి శ్రీహరి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిందం వేణుగోపాల్, ద్యా వనపల్లి నరేష్, కమలాకర్, దుంపెటి రాములు, లక్ష్మీనారాయణ, మల్లయ్య, చిందం శ్రీనివాస్, కృష్ణ హరి, సుభాష్, నరేష్, డి సాయి కృష్ణ, మల్లాపూర్ గ్రామ కుల బాంధవులు ఆడెపు ద్వితీయ చంద్, సిహెచ్ చిరంజీవి గ్రామ కమిటీ సభ్యులు మరియు సర్పంచ్ ఇల్లందుల రాజు, ఆలయ కమిటీ చైర్మన్లు గుండె కార్ల రమేష్ ఉప సర్పంచ్ బాల్ రెడ్డి, టీ కొమురయ్య, అన్ని కుల సంఘముల అధ్యక్షులు పుర ప్రముఖులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసినారు. జయంతి ఉత్సవములో పాల్గొనిన ప్రతి ఒక్కరికి గ్రామ కమిటీ కృతజ్ఞతలు తెలిపినారు.

## వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని**



వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాల ను బుధవారం రాత్రి ఇక్కడి పాలకుర్తి మండలం ఎలకల పల్లి గ్రామం లోని రైతులకు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన యూరియా బ్రాంచ్ (సబ్ సెంటర్) ను ఆయన ప్రారంభించారు. రామగుండం నియోజవర్గానికి సుమారు రూ.23 లక్షల విలువగల యంత్ర పరికరాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఎలకలపల్లి, గుంటూరుపల్లి, లక్ష్మీపూర్ ప్రాంత వ్యవసాయ ఇతర పంట సాగు రైతులు గతంలో యూరియా కొరకు కన్నాల, కమాన్ పూర్ ప్రాంతాలకు వెళ్లే వారిని అన్నారు. కొత్తగా ప్రారంభించిన సబ్ సెంటర్ ద్వారా ఎలకలపల్లి, గుంటూరుపల్లి గ్రామాలకు నేరుగా నిరంతరం యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని ఏండ్ల తర్వాత రైతులకు వ్యవసాయ పరికరాల పై 50 శాతం రాయితీతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అందించడం జరుగుతుందని, రోటావేటర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, పవర్ టిల్లర్లు, వరి గడ్డి కోత యంత్రాలు, కలుపు తీసే యంత్రాలను రైతులకు అందించడం జరిగింది అని చెప్పారు.

## 108 వాహనాన్ని తనిఖీ చేసిన మేనేజర్ జనార్ధన్

**సూర్య,బీర్పూర్**



108 వాహనాన్ని ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, జిల్లా సూపర్వైజర్ తిరుపతి ఆకస్మిక తనిఖీని చేపట్టారు. అంబులెన్స్ లో నిల్వచేసిన మందులను మరియు రికార్డులను పరిశీలించారు. గతంలో నమోదైన కేసులను ఏ విధంగా చికిత్స అందించారని ఈఎంటి సుశాంత్, పైలెట్ రాజులు అడిగి తెలుసుకున్నారు. వాహనంలో ఉన్నటువంటి మందులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, కాలం చెల్లిన మందులను ఉంచకుండా జాగ్రత్త పడాలని, చుట్టుపక్కల గ్రామాల నుండి వస్తున్న కేసులను పరిష్కరించాలని, రోడ్డు ప్రమాదాలు నెలకొన్నచో బాధితుల వద్దకు త్వరగా చేరి ప్రథమ చికిత్స అందించాలని తెలియజేశారు. అనంతరం వాహనంలో ఉన్నటువంటి పరికరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. వారి వెంట ఈఎంటి సుశాంత్, పైలెట్ రాజులు ఉన్నారు.

## విద్యార్థులు సమాజానికి గర్వకారణంగా నిలవాలి

**- వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు**

**సూర్య - కథలాపూర్**



విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి గర్వకారణంగా నిలవాలని వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. బుదవారం మండలంలోని తక్కల్లపల్లి, బొమ్మెన, తాండ్రియాల, గంబీర్ పూర్, పోతారం, అంబారీ పేట గ్రామాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే సంకల్పంతో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించిన మోడీ గిఫ్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.విద్యార్థులు బాగా చదివి తాను అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వేంకటేశ్వర రావు, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కంటే సత్య నారాయణ, సర్పంచులు రాజ గంగారాం, సుధాకర్,మనోహర్, ధర్మ పురి స్వప్న - జలంధర్, వేముల లక్ష్మి - గంగారాజం, బిజెపి నాయకులు నరెడ్ల రవి , జిల్లా సత్యనారాయణ , తోట గంగారెడ్డి, అల్లకొండ నవీన్, వినోద్ రెడ్డి, పిడుగు ఆనంద రెడ్డి, గడీల గంగా ప్రసాద్ , బద్రి సత్యం, గాంధారి శ్రీనివాస్, కసోజీ ప్రతాప్, బాపు రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.